


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

బుధవారం | 16 జులై 2025 | పేజీలు 8


# చంద్రబాబుతోనే ప్రజారంజక పాలన

## వైకాపా పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీల పెంపు

## వెల్లలచెరువులో 137 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్




సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ప్రజా రంజకపాలన కూటమి ప్రభుత్వ సారధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలం లోని వెల్లలచెరువులో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో మూడు చోట్ల నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, రైతులను ఆదుకుంటామని తెలిపారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో తొమ్మిది సార్లు

మిగతా 6లో

# గురుకుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ: మంత్రి స్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థులతో జూమ్‌కాల్‌లో మాట్లాడారు. మంగళవారం రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యార్థులతో మంత్రి వెలగపూడి సచివాలయం నుంచి నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, టీచర్ల బోధనా తీరు వంటి అంశాలు మంత్రి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసివోలు, ప్రిన్సిపాళ్లతో మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా చేరిన విద్యార్థుల్లో భయం పోగొట్టి పాఠశాలలో ఆహ్లాద వాతావరణం నెలకొల్పేలా చర్యలు చేపట్టాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పర్సనల్‌గా ఇంట్రాక్ట్ అయ్యి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మనూన్యత, ఒంటరి తనం వంటివి పోగొట్టాలన్నారు. ఈ సమావేశంలో గురుకులాల కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు అన్ని పాఠశాలల్లో రోజుకు ఒక గంట




మిగతా 6లో




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు కు చెందిన అయ్యప్ప సాయిరాం స్వీట్ హోమ్ అధినేత గాత్రం నారాయణ మండలంలోని వెల్లటూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల(జి సి)మరియు మండల పరిషత్ పాఠశాల(హెచ్ డబ్ల్యు)పాఠశాలలకు చెందిన (52 మంది)ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సంవత్సరమునకు సరిపడా నోట్ పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమమునందు మండల విద్యాశాఖ అధికారి యన్. దేవరాజ్,గ్రామ సర్పంచ్ బొజ్జా రవి,వి.శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వి.సురేష్ కుమార్,జె పీ పున్నయ్య,యం కృష్ణప్రియ,లక్ష్మీ పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకొని బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని పెద్దలు సూచించారు.

## వరల్డ్ యూత్ స్కిల్ డేపై విద్యార్థులకు అవగాహన




వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో వికేషనల్ ఇన్స్ట్రక్చర్స్ కె. సత్యనారాయణ,పుష్పలతలు పాల్గొన్నారు. విద్యార్థులకు స్కిల్ ఎడ్యుకేషన్ ఉపయోగములు గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత నైపుణ్యాలను పెంచుటకు చేపట్టే కార్యక్రమాలను వారు అంతరం డ్రాయింగ్,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బదరీ నారాయణ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నారుమడిలో పశువుల ఎరువులు వేయాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నారుమడికి సరైన సమయంలో నీరు అందించి తొలి ఆశించే చీడపీడలను గమనించి సరైన మందులు పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని అముదాలపల్లి, ముత్తుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు జల్లే ముందు నారుమడిలో పశువుల ఎరువు వేయడంవల్ల సూక్ష్మ పోషకాల ఆదివేరు వ్యవస్థ బాగుంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో ఇప్పటివరకు 27 ఫిర్యాదులు అందాయన్నారు. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఈఓ లు ఎన్. జాన్ బీ, కె .వరప్రసాద్, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా వీధులను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపిడిఓ ప్రభాకర్ శర్మ తెలిపారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌లో భాగంగా పునుగోడు గ్రామపంచాయతీని ఎంపిడిఓ ప్రభాకర్ శర్మ మంగళవారం సందర్శించారు. గ్రామంలో ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ గురుంచి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి అక్కడ తయారవుతున్న వర్మి కంపోస్ట్‌ను పరిశీలించారు. చెత్త సేకరణపై పంచాయతీ కార్యదర్శి, హరిత రాయబారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, హరిత రాయబారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి అనగాని చొరవతో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎందరికో మేలు చేకూరుతుందని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో మండలంలోని సీఎం సహాయనిధి చెక్కులు మంజూరైన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తాత ఏడుకొండలు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి సమస్య వచ్చిన చలించిపోయే మనస్తత్వం కలిగిన మంచి మనిషి మంత్రి అనగాని సత్యప్రసాద్ అని ఎవరికైనా ఆపద వచ్చిందంటే వారి వద్దకు నాయకులను పంపి వారి కష్టసు ఖాలలో పాలు పంచుకోవాలని చూసిస్తుంటారని అలాంటి వ్యక్తి మన నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కొనసాగటం నియోజకవర్గ ప్రజల మైన మనమందరం చేసుకున్న అదృష్టమని అన్నారు. ఆయనతోపాటు మంత్రి సోదరులు శివప్రసాద్ కూడా అందరితో కలిసి మెలిసి కుటుంబ సభ్యులుగా మెలుగుతూ అందరు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని ఆయన అన్నారు. అనంతరం బేబీ దేగల లాస్య కు మంజూరైన చెక్కును కుటుంబ పెద్దలైన దేగల వెంకటేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనుగుల కోటేశ్వరరావు, దేగల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం టీడీపి కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,35,417 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. కుటుంభంలో ఒకరు అనారోగ్యంపాలైతే, కుటుంభం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ అనారోగ్యానికి గురైన కుటుంబాల బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కైతే పల్లి పిఎసిఎస్ ఛైర్మన్ వడ్డీ లక్ష్మాజీ,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత సముచిత స్థానం లభిస్తుందని దానికి నిదర్శనం తామేనని ఇసుకపల్లి ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం (పి. ఏ.సి.ఎస్) సొసైటీ ప్రెసిడెంట్ కనగాల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ని నూతనంగా నియమించబడిన ఇసుకపల్లి ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ ప్రెసిడెంట్ కనగాల వెంకటేశ్వరరావు, డైరెక్టర్స్ వూయ్యురి శివనాగేశ్వరరావు, శీలం రాంప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇంతటి పదవిని అప్పగించిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు శివప్రసాద్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ మంత్రి నారా లోకేష్ లకుకృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రైతుకు అందుబాటులో ఉంటూ వారి వ్యవసాయ పనులకు తమ వంతు తాము సహకారం అందిస్తున్నామని తెలిపారు.

## జాతీయ టెన్నిస్ క్రికెట్ పోటీల్లో హైవెండు ద్వితీయస్థానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రెండవ దక్షిణ జాతీయ టెన్నిస్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలలో కర్లపాలెంకు చెందిన హైవెన్డ్ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభకనబరచి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం అభినందనీయమని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. బాపట్లలోని ఆర్ట్స్, సైన్సు కళాశాల మైదానంలో ఈ నెల 12,13 తేదీలలో పలు రాష్ట్రాల క్రీడాకారులు క్రికెట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున హైవెన్డ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని 2 వ స్థానం కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణం అని డి ఈ ఓ శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. విజేతగా నిలిచిన క్రీడాకారులకు మెమోంటోలు ,సర్టిఫికెట్, మెడల్స్ ను విద్యార్థులకు అందజేసి అభినందించారు. వ్యాయామోపాధ్యాయులు వీరశేఖర్, ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్రబాబు,డైరెక్టర్ చాందిని,అంజనేయప్రసాద్,వెంకతజ్యోతి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాంతి గాజులపల్లికి గురు పురస్కారం



తారు మేజర్‌న్యూస్: నరసరావుపేటలో అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం శ్రీ గురు పురస్కారం 2025 కార్యక్రమంలో మండలంలోని బొద్దికూరపాడు గ్రామ పురోహితులు గాజులపల్లి సత్య నారాయణ మనవడు ప్రముఖ సిద్ధాంతి డా.గాజులపల్లి గౌతమ శర్మకి 2025 జ్యోతిష్య విభాగస్త్రలో జ్యోతిష్య మార్తాండ బిరుదును పురస్కరించారు. ఈ పురస్కాణి డా.సర్వేపల్లి రాధకృష్ణ మనవడు సుబ్రహ్మణ్య శర్మ చేతులు మీదగా ప్రముఖ సిద్ధాంతులు బుట్టె దైవజ్ఞ బివిఎస్ ఇంద్రక్రిలాద్రి సిద్ధాంతి చల్ల శ్రీనివాస శర్మ గురు పురస్కారం అందించడం జరిగింది. మండల ప్రజలు బొద్దుకూరపాడు గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు.

## మూడో రోజు మున్సిపల్ కార్మికుల అర్ధ నగ్న నిరసన




గిద్దలూరు, మేజర్‌న్యూస్: 3వరోజు అర్ధ నగ్న నిరసన తెలిపిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ మంగళ వారం గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న నిరసన తెలియజేయడం జరిగింది. సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు వై.మౌలాలి, పి.మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం క్యాటగిరి వైజ్‌గా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు కే.పుల్లయ్య, రంగస్వామి, నాగయ్య, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల సొసైటీ అధ్యక్షుడిగా చెరుకుపల్లె వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడుగా మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన తెలుగుయువత మండల ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డిని నియమిస్తూ సభ్యులుగా తోట నారాయణ, దేవేంద్ల నాగరాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలుగుదేశం ఆవిర్భావం నుండి చెరుకుపల్లె వెంకటరెడ్డి కుటుంబం పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ ప్రతి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థుల విజయానికి కష్టపడేవారని గతఎన్నికల్లో చెరుకుపల్లె వెంకటరెడ్డి మండలంలోని అన్నిగ్రామాల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకోసం కష్టపడి పనిచేసినట్లు అందుకు ప్రతిఫలంగా టిడిపి అధిష్టానం గుర్తించి సొసైటీ అధ్యక్షుడుగా నియమించింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తనకు సొసైటీ అధ్యక్షుడు నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మండల టిడిపి నాయకులకు అభిమానులకు ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషిచేసి రైతుల ఆర్థికాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డికి సభ్యులు తోట నారాయణ(ఆద్య పీజీ), డి.నాగరాజులకు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో ఎస్.ఐ హరిబాబు ఆధ్వర్యంలోని చీరాల సబ్‌డివిజన్ శక్తి బృందం జె.పంగులూరు ఎస్సై వినోద్ బాబు సంయుక్తంగా మంగళవారం చందలూరు హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, శక్తి బృందం ఎస్.ఐ హరిబాబు విద్యార్థులకు “శక్తి యాప్” ఉపయోగాలు, డౌన్లోడ్ చేసుకునే విధానం, అత్యవసర సమయంలో వినియోగించే విధానం తదితర అంశాలపై వివరించారు. ప్రతి ఒక్కరు తమ మొబైల్‌లో శక్తి యాప్



తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకొని, అవసర సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. పంగులూరు ఎస్సై వినోద్ బాబు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అలాగే, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పిల్లలు తమ భద్రత విషయంలో జాగ్రత్తలు ఎలా పాటించాలి, అనుమానాస్పద పరిచయాలను ఎలా గుర్తించాలి, ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేదా గురువులకు ఎలా సమాచారం ఇవ్వాలో వివరించారు. బాల్యవివాహాలు విద్యార్థుల భవిష్యత్తుపై చూపే ప్రతికూల ప్రభావాలను వివరించారు. మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై చక్కటి అవగాహన కల్పించడంతో పాటు, వాటి వలయంలో పడకుండా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రహదారులు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజా, చీరాల శక్తి బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చు

### జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష




పొదిలి, మేజర్‌న్యూస్: మధ్యవర్తిత్వం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చని జూనియర్ సివిల్ జడ్జి ఎం ఎస్ వి ప్రత్యూష అన్నారు. మంగళవారం దేశం కోసం మధ్యవర్త్విత్యం అవగాహన వారోత్సవాలలో భాగంగా స్థానిక కోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదిలి కోర్టు వద్ద ఇద్దరు మధ్యవర్తులను ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారు నియమించినట్లు తెలిపారు. వీరు వారికి కేటాయించిన కేసుల్లో ఇరుపార్టీలకు సత్వర పరిష్కారానికి మధ్యవర్తులు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తమ కోర్టు కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అహోసియేషన్ అధ్యక్షుడు యంవి.రమణ కిషోర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు షేక్ షబ్బీర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం



పొదిలి, మేజర్‌న్యూస్: భారతదేశ అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని రాష్ట్ర బిజెపి నాయకులు మువ్వల పార్థసారథి అన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ 11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని బూత్ నెంబర్ 218లో ఇంటింటికి తిరిగి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాలు అందించి వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దోర్నాల రమణారెడ్డి ,మండల కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి విశాల సహకార సంఘం చైర్‌పర్సన్‌గా పునాటి



చీమకుర్తి,మేజర్‌న్యూస్: విశాల సహకార సంఘం చైర్ పర్సన్‌గా చీమకుర్తి పట్టణానికి చెందిన “పునాటి వెంకట్రావు”ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా చీమకుర్తి విశాల సహకార సంఘం నూతన చైర్ పర్సన్ పునాటి వెంకట్రావు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్‌కుమార్ మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

**‘పునాటి’ దంపతులకు ఘన సత్కారం**

చీమకుర్తి విశాల సహకార సంఘం నూతన చైర్‌పర్సన్ “పునాటి వెంకట్రావు, ధనలక్ష్మి దంపతులను చీమకుర్తి పట్టణ రజక కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండ రైల్వే స్టేషన్‌ను డిఆర్ఎం తనిఖీ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ రైల్వే స్టేషన్‌ను డివిజినల్ రైల్వే మేనేజర్ చేసిన సుధేష్ణ సెన్ మంగళవారం తనిఖీ చేశారు. అమృత్ భారత్ కింద చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అమృత్ భారత్ పనుల్లో భాగంగా సర్క్యులేటింగ్ ఏరియా వెయి టింగ్ హాల్‌ప్లాట్ ఫార్మ్ ఇతర మౌలిక సదుపాయాల పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ రమేష్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ నోయెల్ శ్రీనివాస్, డాక్టర్ సిహెచ్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ఆమెను కలిసి కరోనా ముందు రాత్రిపూట ఈ మార్గంలో నడిచే ప్రతి ఎక్స్ప్రెస్ రైలు ఇక్కడ అగేవని కరోనా తర్వాత నుంచి ఇక్కడ ఆగడం లేదని అందువలన దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఆమెకు తెలిపారు. ఇక్కడ ప్రయాణికుల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని రాత్రిపూట ఈ మార్గంలో నడిచే ఎక్స్ప్రెస్ రైలు ఇక్కడ ఆగేలా చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు.

## ఏఐ టెక్నాలజీ ద్వారా అన్ని రంగాల్లో విశిష్ట అభివృద్ధి



పంగులూరు, మేజర్‌న్యూస్: చదువుతో పాటు యువత టెక్నాలజీ పై నైపుణ్యం పెంపొందడం ద్వారా అన్ని రంగాలలో వృద్ధి సాధిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మడిశెట్టి అనిత అన్నారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం కొండ మంజులూరు ఎస్సార్ జె ఆర్ వై జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా హెచ్‌ఎం అనిత మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా అన్ని రంగాలలో విశిష్టమైన అభివృద్ధి సాధించవచ్చని, విద్యార్థులు విద్యతోపాటు నూతన టెక్నాలజీ పై అవగాహన కలిగి ఉండా లన్నారు. ఈ సంవత్సరం యూత్ ఎంపవర్మెంట్ ఇన్ ఏఐ మరియు డిజిటల్ టెక్నాలజీ థీమ్ తో నైపుణ్య దినోత్సవం నిర్వహిస్తున్నారని విద్యార్థులు అందరూ పాఠశాలలో ఉన్న ఒకేషనల్ ట్రేడ్స్‌లో శిక్షణ పొంది నైపుణ్యాలను పెంచుకోవాలని హెచ్‌ఎం అనిత సూచించారు.

**ఆటోమోటివ్, రిటైల్ ట్రేడ్ ట్రైనర్స్**

సిహెచ్.గంగా ప్రసాద్, రవీంద్ర టూల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ప్రభుత్వం వారిచే అందజేయబడిన వివిధ ఆటోమేటిక్ పరికరాలను ప్రదర్శించి వాటిని ఉపయోగించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. స్కిల్ ఎడ్యుకేషన్ గురించి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఐ అనిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవాళి మనుగడ



దర్శి, మేజర్‌న్యూస్: మానవాళి మనుగడ మొక్కలతోనేనని జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు పరిటాల సురేష్ అన్నారు. గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ ఆదేశాలతో, గురువు అచ్చెన్నాయుడు ఆసీసులతో, ముండ్లమూర్‌లో, టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మానవ మనుగడ కోసం మనం అందరం పాటు పడదాము అని సురేష్ అన్నారు. ప్రకృతిలో జీవ వైవిధ్యం కాపాడుకోవడం కోసం మొక్కలు నాటి సంరక్షించాలి అని అన్నారు. భవిష్యత్ తరాలు సంతోషంగా ఆరోగ్యంగా ఉండటానికి మంచి పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అందరం భాగ్య స్వామ్యం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, షడ్రక్, చౌదరి, సుబ్బారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ వాకా జన్మదిన వేడుకలు



మర్రిపూడి, మేజర్‌న్యూస్: మరిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆయన భారీ జన్మదిన కేకును కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సేవాదల అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, ముండ్లమూరు ఎంపీపీ సుంకర బ్రహ్మానంద రెడ్డి, సుంకర అనిల్ రెడ్డిలు పాల్గొని వాకాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 461 to 563/2025-26, Dt. 14-07-2025**

| | | 461 to 465 / 2025-26 | 466 to 485 / 2025-26 | 486 to 563 / 2025-26 |
|---|---|---|---|---|
| 1. | Number of Works | 5 | 20 | 78 |
| 2. | Total value of works | Rs. 559.80 Lakhs | Rs. 160.65 Lakhs | Rs. 753.47 Lakhs |
| 3. | Download Start Time | 15.07.2025 @ 4.00 PM | 16.07.2025 @ 4.00 PM | 18.07.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 29.07.2025 @ 4.00 PM | 23.07.2025 @ 4.00 PM | 25.07.2025 @ 4.00 PM |

For Details “www.apeprocurement.gov.in, Ph. : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

# బలహీన వర్గాల శ్రామికుడు సజ్జా చంద్రమౌళి

## ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి సజ్జా చంద్రమౌళి అని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని గడియార స్తంభం కూడలిలో మాజీ ఎమ్మెల్యే సజ్జ చంద్రమౌళి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే, ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత పాటు కూటమి నేతలు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగానూ, సామాజిక పరంగా గాను సేవా దృక్పథంతో వ్యక్తిగత జీవితాన్ని సైతం విడనాడి ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమైన చంద్రమౌళి అని కొనియాడారు. ప్రగడ కోటయ్య తరువాత చేనేత రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారంలో నిత్య శ్రామికులుగా చంద్రమౌళి మిగిలారని వివరించారు.



అటువంటి మహనీయుల ఆశ సాధన కోసం ప్రతి ఒక్క రూ కృషి చేయాలని వివరించారు. చంద్రమౌళి స్ఫూర్తి తోనే ఆయన కుటుంబీకులు డా.రవీంద్ర, హ్యాండ్లూమ్ చైర్మన్ సజ్జ హేమలత సమాజ సేవలో కొనసాగుతు ఒడటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, కౌన్సిలర్లు, టిడిపి కూటమి నాయకులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

# 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాడు గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా టిడిపి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన వాగ్దానాలను దశలవారీగా అమలు పరుస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. నాలుగు వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అమ్మకు వందనం, గ్యాస్ రాయితీ తదితర పథకాలు సొమ్ము లభిస్తుందా అంటూ ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా ప్రజ ల ఓను, మహిళలను ఇంటింటా పర్యటించి ప్రశ్నిస్తున్నా రు. తదుపరి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు,



సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావు లపల్లి వెంకట సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెసర్లంకలో సుపరిపాలనలో తొలి అడుగు

కొల్లూరు మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుప రిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులునక్కా ఆనందబాబు పాల్గొన్నారు. కొల్లూరు మండలం పెసర్లంక గ్రామము లో ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృ ద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉందన్నారు ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ



సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటి ని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాల న్నారు,మీరు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పేస్ విద్యార్థి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 12, 13వ తేదీలలో ప్రకాశం జిల్లాలో లార్డ్ కృష్ణ బ్యాట్మెంటన్ అకాడమీ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి సీనియర్ బ్యాట్మెంటన్ పోటీలు పిడిబిఎ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ ఈసీఈ విభాగం చదువుతున్న ఆర్.రాహుల్ పాల్గొని జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ సింగిల్స్ లో మరియు డబల్స్ లో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఆర్.రాహుల్‌కి అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని అభినందించి కొనియాడారు ఆర్.రాహుల్ ఈ నెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు తిరుపతి ఆర్ట్స్ కాలేజీలో జరిగే రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీలలో పాల్గొంటారని



తెలియజేశారు. ఇలాంటి పథకాలు రాష్ట్రస్థాయిలో మరెన్నో సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేశారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జీ.వి.కె.మూర్తి, డీన్ ఆఫ్ ఆకాడమిక్స్ డా.సి.వి.సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్ డా.ఆర్.వీరాంజినేయులు, డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ కె.రూపాకేశ్, ఈ.సీ.ఈ. విభాగతిపతి అప్పారావు, బాడ్మింటన్ కోచ్ డి.వసంత్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పాల్గొని సభను విజయవంతం చేశారు.



# ఎమ్మెల్యే బిఎన్, జనసేన సమన్వయకర్త కందుకూరిలకు సన్మానం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో పేర్నమిట్ట సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్మన్ కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు, ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను జనసేన, టిడిపి నేతలు గజమాలతో సత్కరించారు. పేర్నమిట్ట సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా కందుకూరు వెంకటేశ్వరావు అలియాస్ బాబు, డైరెక్టర్ లుగా పత్తిపాటి శ్రీనివాసరావు, అట్లూరి బ్రహ్మయ్యలను ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీన్ని పురస్కరి ంచుకొని ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను మొదట చైర్మన్ బాబు ఆయా కమిటీ సభ్యులు సత్కరించారు. తదుపరి జనసేన, టిడిపి నేతలు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను నూతన చైర్మన్ కందుకూరి వెంకటేశ్వరావులను గజమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు, జనసేన, టిడిపి నేతలు కందుకూరి వాసు, కామేపల్లి శ్రీనివాసరావు, నూకతోటి కొండయ్య, పి.శ్రీనివాసరావు, చల్లా కృష్ణ, పి.చిరంజీవి, పేర్నమిట్ట శ్రీనివాసరావు, ఏ.బ్రహ్మయ్య, పత్తిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్వర్గీయ మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలు మం డల పరిధిలోని అన్ని గ్రామాలలో టిడిపి కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మంగళవారం మండల పరిధి లోని కామేపల్లి గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఉన్న స్వర్గీ య మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, పి.కోటేశ్వర రావు, సిహెచ్ బ్రహ్మేంద్ర, జరుగుమల్లి టిడిపి యువ నేత డి.శివా రెడ్డి పాల్గొన్నారు.

# కనిగిరి ప్రాంత అభివృద్ధికి కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాంత అభివృద్ధి కో సం అన్ని విధాలా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటి కాలేజ్ నిర్మాణానికి సంబంధించిన భూము లను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ, కనిగిరి ప్రాంతంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అయితే యువతకు ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల్లో మార్పులు తీసుకువస్తుందన్నారు. అంతేకాకుండా ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పడతాయని చెప్పారు. సాంకేతిక విద్య అందుబాటులోకి రావడానికి అవకాశం అని అన్నారు.



# మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారిలో గల మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం సందర్శించారు. మోడల్ స్కూల్‌కు త్రీ ఫేస్ విద్యుత్, ప్రహరీ గోడ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సథంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మునిసిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.కృష్ణ మోహన్ రెడ్డి మంగళవారం ఒంగోలులో జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల మొక్కలు అందజేశారు.

# వైవి సుబ్బారెడ్డిని కలిసిన ఎంపిపి గాయం సావిత్రి కుటుంబ సభ్యులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి తాడేపల్లిలో వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పిలు గాయం బలరామి రెడ్డి, గాయం ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి కి అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స లు చేయించుకున్న వారి, వారి వైద్యశాలల బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాల యానికి పంపించారు. చుండూరు మండలం మోదు కూరు గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీనివాసరెడ్డికి రూ 2,07,208లు మున్నగివారిపాలెం గ్రామానికి చెందిన చీడిపూడి శ్రీని వాసరెడ్డికి రూ 30,000లు మున్నగి వారి పాలెం గ్రామానికి చెందిన కొసన గోపయ్యకు రూ 43,914 లుకొల్లూరు మండలంఈపూరులంక గ్రామానికి చెందిన కోగంటి ఉమా మహేశ్వరరావు కు 10,000 లు భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన అందే సాంబ య్యకు రూ 3,07,781 లు భట్టిప్రోలు మండలం కన్నెగంటి వారిపాలెం గ్రామానికి చెందిన బోయపాటి నాగే శ్వరరా వుకు రూ 1,18,881లు భట్టిప్రోలు మం దలం కోనేటిపు రం గ్రామా నికి చెందిన పానుగంటి జానకి రావు కు 41,2 50లు మొత్తం రూ 7,59, 034 లు మంజూరు చేసియున్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయాలి





- ఇళ్ల స్థలాల దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండరాదన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయడం జరుగుచున్నదని, అందులో భాగంగా ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను పెండింగ్‌లో లేకుండా ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయడంతో పాటు ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, తహసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దర్లతో సమావేశమై హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పిజిఆర్ఎస్ లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ, రీ సర్వే పురోగతి, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డుల మంజూరు, నిత్యావసర సరుకుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో సమావేశంలో ఎస్.డి.సిలు వరకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా సర్వ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే సుపరిపాలనలో తొలి అడుగు: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : గ్రామాలలోని ఆపరిష్కృత సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు ముఖ్య ఉద్దేశం అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎదు రాళ్లపాడు, బురద పాలెం, మునగపాడు, మంగాపురం గ్రామాలలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ, పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ వాటిని మై టిడిపి యాప్ లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యాడాది పూర్తయిన సందర్భంగా చేసిన పనులను చెబుతూ సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికి తిరుగుతున్నామని ఎమ్మెల్యే కందుల అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా పింఛన్లు పెంచామని గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని తల్లికి వందనం ఇచ్చామని త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. పశ్చిమ ప్రాంత వరప్రసాద్ ని అయిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ఆర్భాటంగా ప్రారంభించి ఈ ప్రాంత ప్రజానీకాన్ని జగన్ ప్రభుత్వం మోసం చేసింద అన్నారు. ప్రాజెక్టు పూర్తి కావడానికి 4వేల కోట్లు అవసరం అవుతుంద న్నారు. త్వరలో మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించే అవకాశం ఉందని, తద్వారా ఈ ప్రాంత యువతకు మేలు చేకూర్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆవుల సురేష్, ఈఓఆర్డి శ్రీదేవి,మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు టిడిపి మండల మాజీ కన్వీనర్లు తాత్రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి వివి రామిరెడ్డి వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ, చైర్మన్ కుందూరు కాశిరెడ్డి చిన్నారి కట్ల అధ్యక్షులు, స్థానికము వెంకటేశ్వర రెడ్డి గొట్లగట్టు సర్పంచ్ పెరిగే సుక్ దేవ్, పొదిలి ఏఎంసీ ఉపాధ్యక్షులు పి తిమోతి, బీసీ సెల్ నాయకులు అంకాల రోశయ్య, మాజీ ఎంపిటిసి కందెర నాసరయ్య,నాయకులు భాషాపతి నాయుడు, యోధుబాటి వెంకటనారాయణ, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మువ్వా కాటమరాజు, భీమాంజనేయరెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు పిల్లి బ్రహ్మారెడ్డి,పి శ్రీనివాసులు, అంజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతుల సంక్షేమానికి కృషిచేసి సొసైటీని అభివృద్ధి చేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నూతనంగా సొసైటీ అధ్యక్షుడుగా నియమితులైన చెరుకుపల్లె వెంకటరెడ్డికి సభ్యులు డి.నాగరాజులకు సూచించారు. మంగళవారం సొసైటీ అధ్యక్షుడుగా నియమించినందుకు సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి పలువురు మండల నాయకులతో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొసైటీని అభివృద్ధిచేసి మండలంలోని రైతుల ఆర్థిక సంక్షేమానికి కృషిచేయాలని ఆదర్శ సొసైటీగా అభివృద్ధిచేసి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఎన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్ సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, సభ్యులు దేవేండ్ల నాగరాజు, నాయకులు బొర్రాజు నారాయణ (రష్యా), రాజశేఖర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా దొనకొండ మండలం నుంచి ఎన్నికైన శృంగవరపు నాగ సుబ్బారెడ్డిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు నిమ్మకాయల సుబ్బారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్శి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దారం నాగవేణి సుబ్బారావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దన్నపాలెం ఉపాధి హామీ ఫిల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు చిన్నగుడిపాడు టీడీపీ నాయకులు చారి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శిద్దాను కలసిన ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు సుబ్బారావు



దర్శి, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా దర్శి పట్టణానికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఎన్నికైనట్లు జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు తెలియచేసారు.ఈ మేరకు ఒంగోలు ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆర్యవైశ్య జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎన్నికల నిర్వాహక సభ్యులు శిద్దా పాండురంగారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణారావు, గునుపూడి భాస్కర్, పెనుగొండ శ్రీను ఈ మేరకు మీడియాకు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం మేరకు ప్రస్తుత అధ్యక్షులు కోట హనుమంత రావు పదవికాలం ఆగస్టు లో ముగుస్తుందని సెప్టెంబర్ నుండి బొగ్గవరపు సుబ్బారావు అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా ఎన్నికల పరిశీలక కమిటీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్మానం చేసినట్లు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొగ్గవరపు సుబ్బారావు మాజీ మంత్రి శిద్దా రాఘవరావుని గౌరవ పూర్వకంగా కలసి తన పదవి రావడానికి సహకారం అందించి నందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సుబ్బారావు ను అభినందిస్తూ ఆర్యవైశ్య అభ్యున్నతికి కృషి చేస్తూ సామాజిక అభివృద్ధి చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గునిపూడి భాస్కర్, కూరపాటి సత్య నారాయణ, మువ్వల శ్రీనివాసులు, పబ్బిశెట్టి భాస్కర్, చినిగేపల్లి సురేష్, దేవకీ మహానంది, అచ్యుత సత్యం, జెమిని నాగేశ్వరావు, ఒగ్గు పవన్, సింగంశెట్టి మల్లి,జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఏఎంసి చైర్మన్‌గా తేలప్రోలు రమేష్ ప్రమాణం



సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు తేలప్రోలు రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగుల శాఖ మంత్రి కే అచ్చం నాయుడు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సచివాలయ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కొలుసు పార్థసారథి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారు ఉమ్మడి ప్రకాశం నుంచి ఎనిమిది మంది శాసనసభ్యులు ఎర్ర గొండపాలెం టిడిపి ఇన్చార్జ్ ఎడిక్షన్ బాబు దర్శి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు ప్రభుత్వ విప్ వినుకొండ ఎమ్మెల్యే జి వి ఎస్ ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు రాష్ట్ర మారిటోరియం సంస్థ చైర్మన్ దామచర్ల సత్య తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొనను న్నారు.

**తేలప్రోలు రమేష్ కుటుంబ నేపథ్యం:-**

వీరి కుటుంబం గడచిన 30 సంవత్సరాలుగా గొట్టిపాటి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు మంచి గొట్టిపాటి రవికుమార్ పెదనాన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల మంత్రి గా పనిచేసిన దివంగత నేత గొట్టిపాటి హనుమంతరావు తో రమేష్ సోదరుడు తేలప్రోలు శ్రీనుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి రమేష్ మరో సోదరుడు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు అమెరికాలో కన్సల్టింగ్ సంస్థలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో ఆర్థికంగా స్థిరపడి ఉన్నారు సోదరుల సహకారంతో గ్రామస్తుల సహకారంతో మండలంలోని టిడిపి సీనియర్ నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసు రెడ్డి చింతా రామారావు సన్నె బోయిన గురు యాదవ్ కుప్పాక కొండలు తదితరులను కలుపుకొని పోతూ రాజకీయంగా ముందుకు సాగుతు న్నారు. 2019-24 సంవత్సరాల మధ్య వైసీపీ పాలనలో ఎంతోమంది సీనియర్ నాయకులు పార్టీని వదిలి వెళ్లిన గ్రామస్తుల మరియు సీనియర్ నాయకులు సహకారంతో పార్టీని ముందుండి తేలప్రోలు రమేష్ నడిపించారు మొదటి నుండి గొట్టిపాటి కుటుంబానికి వెన్నంటి ఉన్న తేలప్రోలు రమేష్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించింది ఆయన నియామకం పట్ల మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# గిరిజన ఆవాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలి

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: గిరిజన ఆవాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను త్వరగా కల్పించడంపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. పీ.ఎం-జన్‌మన్, డీ.ఏ-జె.జి.యు.ఏ పథకాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజన ఆవాసాలలో, ప్రత్యేకించి ఐటీడీఏ పరిధిలో ఉన్న జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలను ఘననీయంగా మెరుగుపరచాల్సి ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు గిరిజనులకు సమర్ధంగా అందేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని ఆమె చెప్పారు. గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంతో పాటు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బిల్లులను ప్రభుత్వం త్వరగా చెల్లిస్తున్నందున లబ్ధిదారులందరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. బాల శంకర్రావు, డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఎస్ఓ పద్మశ్రీ, ఐసిడిఎస్ పిడి సువర్ణ, మత్స్యశాఖ జె.డీ.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జె.డి. రవికుమార్, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీనివాసరావు, ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాలు, టెలికాం శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే ప్రజారంజక పాలన

**మొదటి పేజీ తరువాయి** విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి చెందిందని పేదలపై తమ ప్రభుత్వం భారం మోపబోదన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ సాయంతో కలిపి 7 వేలు రైతులకు జమ చేయనున్నామని తెలిపారు. అనంతరం గ్రామసభలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు, టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి, బాపట్ల పార్లమెంట్ మహిళా నాయకురాలు నాగబోతు సుజాత, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ, మాజీ జెడ్పిటిసి చింత రామారావు, చింతా శ్రీధర్,అట్లా పెద్దవెంకటరెడ్డి, మోటుపల్లి వాసు నాగుబాతు శ్రీను పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ: మంత్రి స్వామి

**మొదటి పేజీ తరువాయి**



ఆటపాట కార్యక్రమం నిర్వహి స్తామని మంత్రికి తెలిపారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఫ్రెండ్లీగా వ్యవహరించాలని ప్రసన్న వెంకటేష్ సూచించారు. ఈ సమావేశంలో మంగళగిరి ఎయిమ్స్ సైకాలజిస్ట్ డాక్టర్ విజయచంద్రారెడ్డి, సంజీవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పి.వి.నరసింహారావుకు ఎంపి మాగుంట నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఢిల్లీలో ప్రధాన మంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీలో 'ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు' కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి మాగుంట పూలు చల్లి ఘన నివాళులర్పించారు.









కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామంలో నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు కష్టం, నష్టం రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. అనంతరం సబ్సిడీపై కందులను రైతులకు అందజేశారు.

# ప్రజల హృదయాల్లో నిలిచిన దామచర్ల ఆంజనేయులు





### జయంతి వేడుకలో మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజా సేవకుడు ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, దివంగత దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని తూర్పు నాయుడుపాలెంలోని జాతీయ రహదారి వద్ద గల దామచర్ల ఆంజనేయులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలకు మంత్రి డాక్టర్ స్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి డాక్టర్ స్వామి కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు తన పదవీకాలంలో ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కొండపి నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే అది ఒక్క దామచర్ల ఆంజనేయులుకే ఘనత దక్కుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధికి తన వంతు కృషి చేసి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఆంజనేయులు తన పరిపాలన కాలంలో అవినీతికి దూరంగా, అభివృద్ధికి దగ్గరగా పనిచేశారని తెలిపారు. ఆంజనేయులు లాంటి వ్యక్తిని ఆనాటి ముఖ్యమంత్రి రామారావు పెద్దాయన అని పిలిచేవారు అని తెలిపారు. ఆంజనేయులు నేటి యువ నాయకులకు ఆదర్శమని తెలిపారు. పెద్దాయన ఆంజనేయులు సహకారంతో తాను ఈరోజు మంత్రిని కాగలిగానని తెలిపారు. ఆంజనేయులు ఆశయాలను తన కుటుంబ సభ్యులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తాత అడుగుజాడలలో నడవటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కుమారులు, దామచర్ల సత్య తండ్రిగారైన దామచర్ల పూర్ణచంద్రరావు, పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా సుబ్బారావు





దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా దర్శికి చెందిన బొగ్గవరపు సుబ్బారావును ఎన్నుకున్నారు. గత ఏడాది సంఘం పెద్దలు సమావేశమై దర్శికి చెందిన కోట హనుమంతరావును ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్ష పదవిలో హనుమంతరావు సంవత్సరం సుబ్బారావు సంవత్సరం అని ఆర్యవైశ్య సంఘం పెద్దలు నిర్ణయించారు. అందులో భాగంగా సెప్టెంబర్ నుండి జిల్లా అధ్యక్ష బాధ్యతలను సుబ్బారావు చేపట్టనున్నారు. సుబ్బారావు మాజీ మంత్రి శిద్దా రాఘవరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు శిద్దా పాండురంగారావు, గునుపూడి భాస్కరరావు మాగులూరి నాగేశ్వరరావు కూరపాటి సత్యనారాయణ, జలదంకి వెంకటకృష్ణారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌ను సత్కరించిన టిడిపి నేతలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్గా నూతనంగా ఎన్నికైనటువంటి మాలపాటి వెంకటరెడ్డిని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కాపురం మండల దళిత సామాజిక వర్గానికి చెందిన టిడిపి నేతలు కలిసి పూలమాలలతో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బుదాల జాన్ డేవిడ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహాం, టిడిపి నేతలు సుబ్బారావు, రాజు, ఏసేబు, సంతోష్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఊరంతా ఊగేసిన ఘటం ఘోష

**అడుసుమల్లి నరసింహులు నేతృత్వంలో నిశ్చితంగా సాగిన తిరునాళ్ల పుణ్య కార్యక్రమం**

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారి పాలెం గ్రామంలో వెలసిన గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా చేపట్టిన ఘటం గడవడం కార్యక్రమంలో గ్రామమంతా నిండుగా పాల్గొంది. ఘటం మోసిన మహిళలు, యువతులు ఇంటికో మూడుసార్లు తిరుగుతూ, ప్రతీ ఇంటి తలుపు తట్టి, అన్నం, పెరుగు సేకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. పూలమాలలతో అలంకరణ, ఘంటాల మ్రోగింపుతో భక్తి శోభ అలరిస్తూ సాగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకుడు, అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు నేతృత్వం వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యవత పెద్ద ఎత్తున



పాల్గొని ఉత్సవాన్ని అద్భుతంగా నడిపారు. ఇది మానవతా సేవకి గ్రామ సమైక్యతకి నిదర్శనం అని అడుసుమల్లి నరసింహులు తెలిపారు.



## కొత్తపేట పంచాయతీని డిఎల్‌డిఓ సందర్శన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల డిఎల్‌డిఓ పద్మావతి మంగళవారం కొత్తపేట గ్రామ పంచాయతి నందు గల ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను సందర్శించి వర్మి కంపోస్ట్ తయారు చేయుట, ఇంటింటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సేకరించుట గురించి, సంభందిత క్లాప్ మిత్రాలకు, గ్రామ పంచాయతి కార్యదర్శి, సచివాలయ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రాజేష్ బాబు, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాసరావు, గ్రామ పంచాయతి కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.



## చిత్రాల ఓబెద్‌కు ఘనసత్కారం

రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన చిత్రాల ఓబెద్ ను ఆయన అభిమానులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఓబెద్ మాట్లాడుతూ పార్టీ ప్రారంభం నాటి నుంచి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు తాను కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.

## 17న నారాయణస్వామి ఆరాధన మహోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆరాధన మహోత్సవం ఈనెల 17వ తేది గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారం శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం స్వామివారికి పంచామృత పంచగవ్యములతో అభిషేకం అనంతరం కళశారాధన మండపం ప్రవేశం గణపతిపూజ, పుణ్యాహ వచనం, అఖండ దీపారాధన, పంచగ్రవ్యప్రాసన, వివిధ రకాల హోమపూజలు, మహాపూర్ణాహుతి కార్యక్రమం జరుపబడునని తెలిపారు. అనంతరం స్వామివారికి మహానైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేయబడునని తదుపరి భక్తులకు భోజనవితరణ నిర్వహిస్తామని తెలిపారు. నారాయణస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా సాయంత్రం స్వామివారికి పల్లకీసేవ ప్రత్యేక పూజలు అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి గ్రామో త్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈసం దర్భంగా దాతల సహకారంతో పలుకార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు స్వామివారి ఆరాధన మహోత్సవం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి ఆరాధన ఉత్సవం విజయవంతం చేయాలని ఈఓ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ తెలిపారు.

## మద్యం షాపుల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలి



నగరం, మేజర్‌న్యూస్: మద్యం షాపుల్లోను, పరిసర ప్రాంతాల్లో మందుబాబులతో మద్యం తాగించవద్దని, షాపుల వద్ద వాటర్ బాటిల్స్ మద్యం సీసాలు లేకుండా పరిశుభ్రత పాటించాలని జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ బి. వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మంగళగిరి డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి ఆదేశాల మేరకు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మద్యం దుకాణాల లైసెన్స్‌దారులతో సమావేశమై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి లైసెన్స్‌దారుడు తప్పనిసరిగా ఎ4 షాపు నియమాలు పాటించాలని, అలా లేని వారిపై చట్టరీత్యా చర్యలు గైకొంటామని హెచ్చరించారు. క్యుఆర్ కోడ్ ద్వారా కొనుగోలుదారులతో మద్యం అమ్మకాలు చేయాలన్నారు. సమావేశంలో స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్ర సాద్, సిబ్బంది, లైసెన్స్‌దారులు పాల్గొన్నారు.

## బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అందరు సమష్టిగా కృషి చేయాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమమును అనుసరించి ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పక్షం రోజులు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐసిడిఎస్, బంగారు బాల్యం కమిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పివిఆర్ పార్క్ నందు బాలల అక్రమ రవాణాపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాలలను అక్రమ రవాణా చేయడం, అమ్మడం, కొనడం, బలవంతంగా, ప్రలోభపెట్టి తరలించడం నేరమన్నారు. అధిక శాతం అణగారిన వర్గాల బాలల ఈ అక్రమ రవాణా బారిన పడుతున్నారని వారిని కాపాడాలన్నారు. సిడిపిఓ సరోజిని మాట్లాడుతూ బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం వలన బాలల అక్రమ రవాణా నిరోధించవచ్చునని బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కలిగించారు. బాలల అక్రమ రవాణా సంఘటనలు ఎదురైతే చైల్డ్‌లైన్ 1098 పోలీస్ 100, ఒన్‌నేషన్ ఒన్ నెంబర్ 112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా పీర్ల గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మొహర్రం నెలను పురస్కరించుకుని మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో కెనరాబ్యాంకు సమీపంలోగల పీర్లచావిడి నందు వెలసిన పీర్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పీర్లను రకరకాల వస్త్రాలు పూలమాలలు వివిధ అలంకరణ చేసి ముందుగా మతపెద్దలు పురప్రముఖులు గ్రామస్థులు నిర్వాహకులు ప్రార్ధనలు చేసి అనంతరం పీర్లను ఎత్తుకుని తప్పెట్లు మేళతాళాలతో ఊరేగింపుగా స్థానిక అగ్నిగుండం వరకు వచ్చి ప్రదక్షిణలు చేసి అగ్నిప్రవేశం చేశారు. అనంతరం కోలాహలంగా పీర్లను పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలు ప్రజలతో సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు, పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో స్మశాన వాటిక అభివృద్ధి పనులు





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామం నందు స్మశాన వాటికను చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్తపేట వాసులు అవసరాలను గుర్తించి స్మశానంలోకి వెళ్లేందుకు రోడ్లు, అంత్యక్రియలు అనంతరం అవసరమైన రూములను నూతనంగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారంకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కొత్తపేట పంచాయతీ నిధులతో పాటు పలువురు దాతలు స్వచ్ఛందంగా స్మశాన అభివద్ధికి సహకరించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్మశాన అభివద్ధికి సహకరించిన దాతలు, కొత్తపేట పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ దాడులు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో పలు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఫెర్టిలైజర్స్‌లో విజిలెన్స్ సిఐ చంద్రశేఖర రావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, బాపట్ల డిఎవో ఆఫీస్ ఏవో మోహన్ రెడ్డి, చీరాల మండల వ్యవసాయ అధికారిణి నిర్మల దేవి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ రెండు షాపులలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి అన్ని రకాల రికార్డులను, నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## శారద ఐటిఐ కళాశాలలో బీసీ నేత కేసన జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్, న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు జన్మదిన వేడుకలను శారద ఐ టి ఐ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కేసన శంకర్రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ కొరకు కేశన శంకర్ రావు అహర్నిశలు శ్రమిస్తూ వారి అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి జన గణనతో పాటు కులగనున్న కూడా చేయాలని అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించిన మీదట , ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు నిర్వహించడం అనేక రాష్ట్ర ప్రభుత్వాలు శంకర్రావు కి మద్దతు ఇవ్వడంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఆయనకు మద్దతు పలికి కుల గణన చేయడానికి ఒప్పుకొని నేడు జనగణనతో పాటు కులగణన కూడా చేయడం శంకర్రావు విజయమని చెప్పవచ్చు అటువంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క జన్మదిన వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ బడుగు జ్యోత్స్న, అధ్యాపకులు మండే ప్రసాద్, శేషు రామలింగేశ్వరరావు, అన్న హరీష్, దాసరి విక్టరీ విజయవర్ధన్, బీసీ నాయకులు కేసన రాంబాబు , నాగేశ్వరరావు, శారదా ఐటిఐ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారిణి జ్యోతి తెలియజేశారు. మంగళవారం వేమూరులోని ప్రత్యేక అవసరాల పాఠశాలలో విద్యార్థులకు వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు ,వివిధ వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు,సమదుస్తులతోపాటు ప్రత్యేక పారితోషకాలు కూడా అందిస్తున్నారన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగపరుచుకుని చదువు నేర్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# అర్హులందరికి సంక్షేమ పథకాలు

## పార్టీలకతీతంగా ఏడాది సుపరిపాలన

## నగర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

### 33, 37 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల ఇంటింట పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' ఒంగోలు నగరంలో నిర్విరామంగా కొనసాగుతోంది. మంగళవారం 33, 37వ డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల ఇంటింటికి పర్యటించారు. ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను అందజేసి వివరించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధిలో ఒంగోలు రూపురేఖలు మారుస్తానని అన్నారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. అర్హులందరికి రేషన్ కార్డులు, ఫించన్లతో పాటు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని, ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. దామచర్ల వెంట ఆయా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, కాలనీవాసులు ఉన్నారు.







ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పక్కన సహచర సభ్యులతో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి. ముందుగా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో సిఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపి మాగుంట.

# గోనసపూడితో టిడిపికి ప్రత్యేక అనుబంధం

## రైతులను ఆదుకునేందుకే కొనుగోలు కేంద్రాలు - బర్లీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి

## రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన గోకులాల ప్రారంభం

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో 25 వేల నివాసాలకు సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి దేశంలోని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం గోనసపూడి గ్రామంలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కష్టాల్లో ఉన్న రైతన్నను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా బర్లీ పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతులకు అండగా నిలిచిందన్నారు. పొగాకు పంట కొనుగోలులో భాగంగా రైతులకు మేలు జరిగేలా అవసరమైన చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో 90 వేల ఇళ్లకు గాను, 25 వేలకు పైగా ఇళ్ల మీద సోలార్‌లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, తద్వారా రాష్ట్రంలో నెంబర్ వన్‌గా పర్చూరు తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు

**గోనసపూడితో ప్రత్యేక అనుబంధం**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడా లేని విధంగా గోనసపూడి పంచాయతీని తెలుగుదేశం పార్టీకి ఏకగ్రీవంగా చేశారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన 8 గోకులాల షెడ్లను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న విక్రమ్ నారాయణను అభినందించారు. గ్రామం పట్ల ప్రేమ కలిగిన వ్యక్తి, అన్నామృతం ద్వారా పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతూ, వృద్ధులకు ఉచితంగా మందులు ఇవ్వడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం చెప్పుకోదగ్గ మంచి విషయం అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో మొదటి వంద ఇళ్లకు కంపెనీలతో మాట్లాడి కొంత రాయితీ ఇస్తున్నారని, దానికి తోడు వినియోగదారుడు కట్టుకునే అమౌంట్‌లో 50 శాతం విక్రమ్ నారాయణ భరించే విధంగా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లను పరిశీలించారు. పేదల నివాసాలకు సిద్ధంగా ఉన్న స్థలాలను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. తొలుత ఎన్టీఆర్ పరిటాల రవీంద్ర అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, ఆజాద్, హనుమంతరావు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, బత్తుల శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





# తాత ఆశయాలను కొనసాగిస్తాం.. ప్రజా సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

## మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 96 జయంతి వేడుకల్లో నివాళులర్పించిన ఎమ్మెల్యే దామచర్ల, పార్టీ నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తాత ఆశయాలను కొనసాగిస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి దామచర్లతో పాటు పార్టీ నేతలు పూల దండలు వేసి ఘన నివాళుర్పించారు. అనంతరం పార్టీ కార్యలయంలో కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి, తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేవారు, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.





ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన రోడ్డులలో పారిశుధ్య పనులను మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంగళవారం పట్టణంలోని ఒంగోలు బస్టాండ్, ఎం.ఎస్.ఆర్ రోడ్డు, పామూరు బస్టాండ్, శంఖవరం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి ప్రధాన రహదారులపై చెత్త తొలగింపు పనులను పరిశీలించి, సిబ్బందిని ఉదయాన్నే ప్రధాన రహదారులు శుభ్రపరచాలన్నారు. కాలువల్లో మట్టి పూడికలను తొలగించడం, వీధుల్లో చెత్త సేకరణను నిర్వహించడంపై ప్రధాన దృష్టి పెట్టాలని సచి





వాలయ శానిటరీ సెక్రటరీలను ఆదేశించారు. శంఖవరం సచివాలయాన్ని తనిఖీ చేశారు. శంఖవరంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి తెలుసుకుని సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీ నీటి సరఫరా గురించి తెలుసుకుని కాలనీలో ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అసిస్టెంట్ ఎఈని ఆదేశించారు. అన్న క్యాంటిన్ నిర్వ హణను, తినే పాత్రలు పరిశుభ్రతను, టోకెన్ల పంపిణీ, ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతను వారు పరిశీలించారు. కమీషనర్ వెంట అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ తదితరులున్నారు.

## క్యాడర్ స్ట్రెంత్‌ను పూర్తి చేసి జీతాలు చెల్లించాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మే నెలలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన కేడర్ స్ట్రెంత్ త్వరితగతిన పూర్తిచేసి వారికి జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కే.ఎర్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. తర్లుపాడు మండలం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పోతలపాడు, కందల్లపల్లి, గానుగపెంట, లింగారెడ్డి కాలనీ, జంగం రెడ్డిపల్లి, మేకల వారి పల్లి కలుజవ్వలపాడు ,రాగసముద్రం లక్ష్మక్కపల్లె, చెరువుకిందిపల్లె, తుమ్మలచెరువు పాఠశాలలో సందర్శించి సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను సేకరించడం జరిగింది. ఉన్నత పాఠశాలలో నాన్ అకాడమిక్ అంశాలను చూసుకునుటకు తగిన బోధనేతర సిబ్బందిని నియమించాలని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్రకు సంబంధించిన యూనిఫామ్, షూస్, బుక్స్ అథెంటికేషన్ తీసుకొనుటకు పాఠశాలల్లో అందుకు సంబంధించిన బయోమెట్రిక్ పరికరాలు పాఠశాలలకు అందించాలన్నారు. యాపులను తొలగిస్తానని ఒకే యాప్ కింద తెస్తామని చెప్పిన ప్రభుత్వం ఒకే యాప్ లీప్ తెచ్చింది కానీ అందులో పది రకాల యాప్లు ఉన్నాయని వీటిని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల శాఖ అధ్యక్షులు కసెట్టి జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్కె నజీర్ అహ్మద్, సంఘ నాయకులు సిహెచ్ గాలయ్య, బివి రాజా రమేష్ బాబు, బొప్పరాజు శ్రీనివాసులు, మెడబలిమి శ్రీనివాసులు, ఎం.హనుమం తరావు, గరికపాటి ఆదినారాయణ, జమ్ముల మూడి జయప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కంది పంట వేసే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, బడుగులేరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ కంది పంట వేసే ముందు కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఒక కిలో విత్తనానికి మూడు గ్రాముల కర్బెండిజం లేక మూడు గ్రాముల మంకోజేబ్ కలిపి విత్తనశుద్ధి చేయాలనీ తెలిపారు. అలాగే రైతులు పచ్చిరోట్ట పైరులు జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పైరులను పొలంలో వేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నటం వలన భుసారాని పెంపొందించుకొవచ్చు అని వివరించారు. పంటల భీమా కట్టుకునే రైతులు తప్పనిసరిగా సంబందిత గ్రామా వ్యవసాయ సహాయకుల నుండి పంట సాగు పత్రాలను తీసుకువెళ్లాలని తెలిపారు. ఉద్యాన అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ పండ్లు, కురగాయాలలో తెలుసుకోవలసిన ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ పద్దతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ సభ్యత్వాల నమోదు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం మండలంలోని ఉపాధ్యాయులకు ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్)సభ్యత్వాల నమోదును మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎన్. వెంకటరామయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ చేస్తున్న కృషిపోరాటం వివరించి పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యుటీఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణకు చర్యలు తీసుకుని విద్యావ్యవస్థను కాపాడాలని అదేవిధంగా ఉపాధ్యాయులకు కరవుభత్యం బకాయిలు విడుదల చేయాలని ఐఆర్ ప్రకటించాలని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని యుటీఫ్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటీఎఫ్ నాయకులు వెంకటరామయ్య, వెంకటరావు, పాదుషా, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, రమేష్, సుబ్బారావు, ఓబులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా నిర్మాణంలో ఉన్న కార్యాలయాలు





నిజాంపట్నం, మేజర్ న్యూస్: గత వైసిపి ప్రభుత్వంలో నూతన సచివాలయాలు, ఆర్బికేలు, ఆరోగ్య కేంద్రాలు, నిర్మించారు. కానీ కొన్ని పూర్తి అయినవి ప్రారంభానికి నోచుకోలేదు, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ తరుణంలో మండల కేంద్రమైన నిజాంపట్నం ఏజీకే పేటలోని నూతన సచివాలయం మరియు ఆరోగ్య కేంద్రం నిర్మించారు. అవి 90% పనులు పూర్తి చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం మారడంతో ఆకార్యాలయాలు నిరుపయోగంగా ఉండడంతో మందు బాబులకు అడ్డాగా మారాయి అని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న కార్యాలయాల ఎదురుగా ప్రభుత్వ పాఠశాల మరియు ఐటిఐ కాలేజీ ఉండటంతో విద్యార్థులు, ఆ ప్రాంతవాసులు నిత్యం ఆ దారి నుండి వందల సంఖ్యలో రాకపోకలు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో మందు బాబులు ఆ కార్యాలయాలు అడ్డాగా చేసుకుని బహిరంగనే గుంపులు గుంపులుగా మందు త్రాగుతూ ఉండటంతో ఆ ప్రాంత వాసులు మరియు విద్యార్థులు ఆ దారిపొడువున నడవాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. అంతేకాక ఏజీకే పేట ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటంతో మురుగు నీరు వెళ్లే దారి లేక నిల్వ ఉండటంతో ఆ ప్రాంతవాసులు, విద్యార్థులు అంటు రోగాల బారిన పడవలసి వస్తుందని సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడ ఉన్న సమస్యల్ని తీరుస్తారని ఆ ప్రాంత వాసులు కోరుచున్నారు.

## కొత్తలైన్లు ఏర్పాటు దృష్ట్యా విద్యుత్తు నిలుపుదల

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కడవకుదురు గ్రామం నందు కొత్తలైన్లు ఏర్పాటు చేస్తున్నందున చిన్నగంజాం సబ్ స్టేషన్ పరిధిలో కడవకుదురు గ్రామానికి బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. నేపథ్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామానికి విద్యు త్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. అయితే అగ్రికల్చర్ సంబంధించి ఉదయం5 గంటలకే విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యుత్ విని యోగదారులు గమనించి సహకరించాలని కోరారు.



## కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు నమోదు చేసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి కౌలు రైతు సి సి ఆర్ సి కార్డులు నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఐ. నవీన్ సూచించారు. మంగళవారం రేపల్లె మండలంలోని గంగడిపాలెం , రాజుకాల్వ గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ వరి పంటకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం లో భాగంగా ఆగస్టు 15 లోపు వరి కి ఒక హెక్టార్ కు ప్రీమియం 2000 రూపాయలు అనగా ఎకరాకు 800 రుపాయలు గా ఉందని రైతులు అందరూ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. అలాగే కౌలు రైతులు అందరూ కూడ సిసి ఆర్ సి కార్డు లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ 2025 గానూ ఈ పంట నమోదు తప్పని సరిగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు నవీన్, సతీష్ రైతులు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కౌలు రైతు కార్డులను తప్పని సరిగా రైతులు పొందాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ఖరీఫ్ సాగు చేస్తున్న కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు పొందాలని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలిపారు.మంగళవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని జంపని గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు.కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు పొంది రైతు భరోసా పొందేందుకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా రైతులతో ఖరీఫ్ సాగు గురించి వివరాలు అందజేశారు. ఆయనతోపాటు వీఏఓలు,రైతులు పాల్గొన్నారు.

## చింతల, మర్రిపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ముందుగా గ్రామంలో సాగు చేసిన ప్రత్తి పంటను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. అన్నదాత సుఖీభవ, సీఎం కిసాన్, భూ సారా పరిరక్షణ పథకం, ఈ పంట ఖరీఫ్ 2025 డిజిటల్ సర్వే, ధర్తి ఆబా జంజయంతి గ్రామ ఉత్కర్ష అభియాన్, డిఎజెజివిపి పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమని వెంకటయ్య, వీఆర్వో వెంకటయ్య, పిఎస్ జి.నారాయణ రెడ్డి, పిఏపి పరిపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

## కలుపు మొక్కల నివారణపై రైతులకు సూచనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: దేశాయిపేట -1, కొత్తపేట-1 రైతు సేవా కేంద్రాల పరిది లో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సరిత మాట్లాడుతూ, వరి పంట నందు కలుపు నివారణపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఏఓ ఎం.సరిత రైతులకు వివరించారు. కౌలు రైతులు ఈ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.గోపి కృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు మనీషా, రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# మహిళల భద్రతకు శక్తి యాప్ కీలకం: ఎస్సై అనిత






సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, బాపట్ల హెడ్‌క్వార్టర్ శక్తి బృందం ఎస్.ఐ అనిత మంగళవారం బాపట్ల మండలం కొండుబోట్లవారి పాలెంలోని ఉమ్మారెడ్డి వెంకాయమ్మ జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అనిత మాట్లాడుతూ, మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్‌లోని ఎస్ ఓ ఎస్ బటన్‌ను నొక్కిన వెంటనే సంబంధిత పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. అలాగే, శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా 24 గంటల పాటు మహిళలు, బాలికలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయవచ్చని వివరించారు. పిల్లల భద్రతకు సంబంధించి గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అంశాన్ని వివరించారు. ఎవరి ప్రవర్తన వల్లనైనా అసౌకర్యంకు గురైతే వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించి, చట్టపరంగా అటువంటి వివాహాలు నేరమని తెలిపారు. అంతేగాక, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలు/పిల్లలపై వేధింపులు, లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన వెంటనే 100, 112 వంటి అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల హెడ్‌క్వార్టర్ శక్తి బృందం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోకూరి రవీంద్రబాబు జన్మదిన వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రస్తుతం మండల కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు జన్మదిన వేడుకలు మం దల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. తొలుత రవీంద్ర బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకల్లో మండల టిడిపి సీనియర్ నాయకుడు పి.పెదబాబు మాట్లాడుతూ ఈ మండలంలో టిడిపి మండల కన్వీనర్‌గా పనిచేస్తున్న పోకూరి రవీంద్రబాబు మండలంలో ఉన్న గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ ఐక్యమత్యంతో పార్టీకి తీసుకుని వెళుతున్న వ్యక్తి రవీంద్రబాబు అని ఇటువంటి ఎన్నో జన్మదినం వేడుకలు చేసుకుంటూ ఉన్నతమైన పదవులు పొందాలంటూ ఆకర్షించారు. ఈ వేడుకల్లో కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు, గ్రామాల నుంచి టిడిపి నాయకులు, జరుగుమల్లి టిడిపి యువ నేత యువ నాయకుడు డి.శివారెడ్డి పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థికి సైకిల్ వితరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని బొమ్మరిల్లు ఆశ్రమంలో కందేపి సుదర్శన్ విద్యార్థని శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున ఆంధ్రకేసరి విద్యాలయంలో యంయల్‌టి కోర్సు చదివించడం జరుగుతుంది. సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతులూరి శివబ్రహ్మాచార్యులు మాట్లాడుతూ ప్రతి పెద్దవాళ్ళు చదువుకుని ప్రయోజకులు కావాలన్నదే తన లక్ష్యం మని అన్నారు అన్నార్థులకు ఆకలి చేర్చేందుకు విద్యార్థులకు చదువు కోసం సహాయ సహకారాలు ఎప్పుడూ శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ముందుంటుందని తెలియజేశారు. ఈ సేవలో దేవూరి వెంకట్రావు, పోతులూరి శివబ్రహ్మాచార్యులు, తులసి, సురేష్, ప్రిన్సిపాల్ కె.వెంకటరెడ్డి,వైస్ ప్రిన్సిపల్ సుజన కుమారి, నాగండ్ల దివ్య, నందిపాటి వెంకటేష్, జంపని శివానంద్ కుమార్, దేవరకొండ నరసింహం పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తోంది' నిర్వహించిన ఏవో సత్యానంద్




పిట్లలవానిపాలెం మేజర్‌న్యూస్: మండలంలోని గోకరాజు నల్లిబోయిన వారి పాలెం, పిట్టు వారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్ మాట్లాడుతూ తప్పని సరిగా ప్రతి ఒక్కరూ వరి కి 1 ఎకరా కు 800 రూపాయలు కట్టి క్రాప్ ఇన్సరెన్స్ చేయించుకోవాలి. కవులు రైతులు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డ్స్ తీసుకోవాలని ప్రస్తుతం పరిస్థితుల్లో వెద సాగుకు అనుకూలంగా ఉందని వెద పెట్టే రైతులు 24 గంటల లోపు తప్పనిసరిగా కలుపు మందు స్ప్రే చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ సుదర్శన్ రావు గ్రామ వ్యవసాయ సహాయకులు బాజీ, మౌనిక రాజశేఖర్ రెడ్డి గ్రామ రైతులు పిట్టు సాయిబాబా రెడ్డి, బోసిరెడ్డి, మన్న వెంకట రమణయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భూముల కౌలు వేలములు, హుండీ లెక్కింపు

పిట్లలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో గల శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానము, శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానములకు సంబంధించి మాగాణి భూములకు కౌలు వేలంపాట ఈనెల 17 తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగునని శ్రీ బండ్లమ్మ అమ్మవారి దేవస్థానంలో ఉదయం 10 గంటల నుండి హుండీ లెక్కింపు జరుగునని సాయంత్రం 3 గంటల నుండి అమ్మవారి చీరలు బహిరంగ విక్రయవేలం జరుగునని ఆలయ కార్యనిర్వహణాధికారిజి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు ఉపకరణాలు అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు 27 మందికి చీరాల ఉప విద్యాశాఖాధికారి డి.గంగాధరరావు మరియు అద్దంకి మండల ఇంచార్జ్ విద్యాశాఖాధికారి 2 అనంతు శ్రీనివాసరావు చేతులమీదుగా ఉపకరణాలు అందించడం జరిగింది. 24 మందికి వినికిడి యంత్రాలు, ఒక్కరికీ వీల్ ఛైర్, ఒక్కరికి సి.పి.చైర్, ఒక్కరికి ట్రై సైకిల్, అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ గంగాధరావు మాట్లాడుతూ 24 - 25 విద్యా సంవత్సరమునకు గాను అద్దంకి మండల పరిధిలోని విద్యార్థులకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా 5 లక్షల విలువైన ఉపకరణాలు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల అభివృద్ధికి భవిత కేంద్రం ఒక వరం లాంటిదని, ఉపకరణాలు అందుకున్న విద్యార్థులు చక్కగా వినియోగించుకొని అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపకరణాలు అందుకున్న విద్యార్థులతో జాగ్రత్తగా వినియోగించుకునే విధంగా చూడాలని, దివ్యాంగ పిల్లలు దైవంతో సమానులని,వారు వారి దైనందిన కార్యక్రమాలను సక్రమంగా చేసుకునే విధంగా వారికి మనవంతు సహకారమందించాలని, భవిత కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు తమకు అందించిన ఉపకరణాలను బట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఈ. ఆర్.టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, చైతన్య బదిరుల పాఠశాల ప్రిన్సిపాల్ పి సురేంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయులు జె.బాబురావు, యం ధనలక్ష్మి, వి.జయకుమారి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పిట్టు శివకృష్ణ రెడ్డి

పిట్లలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పిట్టువారిపాలెం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పిట్టు శివకృష్ణ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు, మా జీ ఎంపీపీ షేక్ .బాజీ , మండల కన్వీనర్ లీల శ్రీనివా స రెడ్డి, అసెంబ్లీ బూత్ కమిటీల ఇన్చార్జి దొంతి రెడ్డి కోటి రెడ్డి, నాయకులు వాలి శివ రెడ్డి, మరియు జిల్లా మహిళా అధ్యక్షులు ఏట్రా అశ్విని , గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 17 న కోర్సు పూర్తి చేయని వైద్యులతో డిఎంహెచ్ఓ సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో వైద్య విద్య చదవకుండా ప్రాక్టీస్ చేస్తు వైద్యులుగా చలామణి అవుతున్న వ్యక్తులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ రేపు అనగా గురువారం జిల్లా కేంద్రం బాపట్ల పట్టణంలో గల ఎన్జీవో హోం రిక్రియేషన్ సెంటర్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మెడికల్ షాపులు నిర్వహిస్తూ డాక్టర్లుగా చలామణి అవుతున్న వారు, వైద్య వృత్తి కోర్సు పూర్తి చేయకుండా వైద్యుడిగా చలామణి అవుతున్న వారు తప్పనిసరిగా హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సోలార్ యూనిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిడివో



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకొని మండలంలోని విద్యుత్ వినియోగదారులు అందరూ ప్రభుత్వం ఇచ్చే రాయితీని ఉపయోగించుకొని సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకుంటే దాదాపు 20 ఏళ్ల పాటు కరెంట్ బిల్లు చెల్లించవలసిన అవసరం లేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్.వెంకటరమణ అన్నారు. మంగళవారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వెండర్లు మరియు వెలుగు సిబ్బందితో సూర్య ఘర్ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి మండలానికి 1500 గృహాల కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సూర్య ఘర్ పథకంపై ఆసక్తి చూపుతుందని ఆమె వివరించారు. ఈ పథకం వల్ల విద్యుత్ వినియోగదారులకు ఆర్థిక లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. 120 యూనిట్లు వాడే కుటుంబం ఈ సోలార్ యూనిట్ ఏర్పాటుకు రూ. 60 వేలు ఖర్చు అవుతుండగా రూ. 30 వేలు సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. అత్యధికంగా 3 కిలోవాట్ సామర్థ్యం ఉన్న యూనిట్ ఏర్పాటుకు రూ 78,000 ల సబ్సిడీ అందుతుందని ఆమె తెలియజేశారు. ఆపై కరెంట్ బిల్లు కట్టే అవసరం రాదని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా మిగులు విద్యుత్తును డిస్కములు నుండి కొనుగోలు చేసి ఆ విద్యుత్తుకు సొమ్ము చెల్లించే ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైస్ కార్డుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి ఈ సబ్సిడీ అందుతుందన్నారు. మిగిలిన మొత్తానికి కూడా ప్రభుత్వం ఋణాలు అందించడంలోసహకరించడం జరుగుతుందని తెలిపారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ యానిమేటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్క మహిళకు,ప్రతి ఒక్క కుటుంబానికి ఈ పథకం పట్ల కలిగే లబ్ధిని తెలియజేయాలని, ప్రస్తుతం సోలార్ యూనిట్ వెండర్లు మన మండలంలోనే ఉన్నారని, లబ్ధిదారులు ఆసక్తి చూపితే వెంటనే యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సోలార్ యూనిట్ ఏజెన్సీ సిబ్బంది,మండల సమాఖ్య సిబ్బంది,యానిమేటర్లు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటిని కలసిన 'ఏపీఈఈ' యూనియన్ నాయకులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (రిజిస్టర్డ్ నెంబర్ 1104) నాయకులు బుధవారం చిలకలూరిపేట లోని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. స్వయంకృషితో మెజారిటీ సంఘంగా రూపొంది అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యుత్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతూ 1964 సం నుండి గుర్తింపబడిన సంఘంగా కొనసాగుతున్నదని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నారు. గతంలో యూనియన్ 50 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా, 2000 సంవత్సరం, జులై నెలలో హైదరాబాద్లో "స్వర్ణోత్సవాలు" నిర్వహించుకునగా వేలాదిమంది పాల్గొన్న ఆ మహాసభకు నాటి,నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారన్నారు. అదేవిధంగా 2025 ఫిబ్రవరి నెలలో యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్నందున "ప్లాటినం జూబ్లీ" ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలోనే ఈ మహోత్సవాలు జరుపు కొనుట తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఆగస్టు సెప్టెంబర్ నెలలో జరిగే ప్లాటినం జూబ్లీ మహోత్సవానికి ముఖ్య మంత్రి ముఖ్య అతిథిగాను, విద్యుత్ శాఖా మంత్రి విశిష్ట అతిథులుగాను ఆహ్వానించాలని కార్మికులందరి తర పున మా యూనియన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించి ందన్నారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన యూనియన్ నాయ కులు పెండింగ్ డి ఏ ల ప్రస్తావన చర్చించారు. పెండింగ్ బిల్లులకు త్వర లోనే పరిష్కారం చూపుతామని మంత్రి అన్నారని యూనియన్ నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారి లో అధ్యక్షులు కృష్ణయ్య, జనరల్ సెక్రెటరీ గోపాల్ రావు, తదితరులు ఉన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్ 2లో బదిలీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో సచివాలయంలో ఐదు సంవత్సరాలు నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న గ్రేటు 2లకు బదిలీలు ప్రక్రియలో భాగంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరుగురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బదిలీలు చేసినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఐదు సంవత్సరాలు దాటితే బదిలీలు సహజమేనని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు. బదిలీలైన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎక్కడైతే బదిలీలు అయ్యారో అక్కడ వెంటనే జాయిన్ కావాలని ఎంపీడీవో ఆదేశించారు.



## ఎమ్మెల్యే మాలకొండయ్యను కలసిన అబ్జర్వర్ కామేపల్లి సీతారామయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియామకమైన ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మంగళవారం చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు వారు చీరాలలో టీడీపీ పార్టీ బలోపేతం అంశాలపై చర్చించారు. అనంతరం పలువురు టీడీపీ నాయకులు టీడీపీ అబ్జర్వర్ కామేపల్లి సీతారామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు టిడిపి నేత చేయూత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.నాగులవరం జడ్పిహైస్కూలు విద్యార్థులకు చింతపూడు గ్రామానికి చెందిన జివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, టిడిపినేత గుంటిమడుగు శ్రీనివాసవర్మ సమకూర్చిన స్టడీ మెటీరియల్ మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజసేవలకు పంచాయతీ ప్రజల వసతుల కల్పనకు పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు చేయూతనిస్తున్న శ్రీనివాసవర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ సమాజాభివృద్ధికి పాటుపడాలని తెలిపి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందించిన శ్రీనివాసవర్మకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, హెచ్.యం.డేవిడ్, ముప్పాళ్ల వసంతరాజు (సర్పంచ్), పసుపులేటి గురుకృష్ణ, జి.శ్రీనివాసరాజు, హస్తి వీరాంజనేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తుంది'




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని వద్దినేని వారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఉజ్వల అధికారి సంధ్య బొప్పాయి పంటలో రైతుల పాటించవలసిన ఎరువులు తెగుళ్ల యాజమాన్యం తెలియచేశారు.

# కరేడుపై వాలిన గద్దల రెక్కలు విరుస్తాం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడుపంచాయితీ పరిధిలోని భూరక్షణకై మహిళా సంఘాల ఐక్యవేదిక పర్యటన పోరులో భాగస్వాములు అవుతామని భూరక్షణకై మహిళా సంఘాల ఐక్యవేదిక రైతు కూలీల పోరులో భాగస్వాములు అవుతామని, జీవో 43 రద్దు చేసేవరకు పోరాడుదామని మంగళవారం పిలుపునిచ్చారు. కరేడు భూ పోరాటానికి మద్దతుగా రాష్ట్ర మహిళా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ కరేడు పంచాయితీ పచ్చని పంటలతో మంచి వాతావరణంతో 18 వేల మంది జనాభాకి ఉపాధితో కడుపు నింపుతుందని ఆ ప్రాంతాన్ని నాశనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదానీకి కట్ట పెట్టాలన్న దుర్మా ర్గపు ప్రయత్నాలను చాలా బాధాకరమైనదని, 8 వేల ఎకరాల భూమిని రైతులనుండి సేకరించి ఇండో సోల్ కంపెనీలకు అదానీ సంస్థకి లాభాల కోసం కట్టబెట్టడానికి జీవో నెంబర్ 43 తీసుకొచ్చిందని,రైతులు అనుమతి లేకుండా చేసే ఈ ప్రయత్నం చాలా దుర్మార్గమన్నారు. పొలాలు లాగేసుకుంటే రైతులు ఎలా జీవించాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి, అఖిలభారత మహిళా సమా ఖ్య జాతీయ నాయకులు వనజాక్షి రాష్ట్ర కార్యదర్శి దుర్గ భవాని, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మశ్రీ, ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీరేది ఎప్పటికో?



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామ ప్రజల నీటి సమస్య తీరేది ఎప్పటికని టంగుటూరు ఎంపీటీసీ సభ్యుడు కొమ్ము దాస్ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామతీర్థం త్రాగు నీటిని అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్ కాలనీలకు సరఫరా చేయకుండా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణను పంచాయతీ కార్యదర్శి హరిబాబు ఖండించటంతో ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ అధికారి రామతీర్థం నీరు రోజు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. అందుకు సర్పంచ్ మమత మాట్లాడుతూ పైపులైను లీకేజీ వలన రామతీర్థం నీళ్లు సరఫరా చేయలేకపోతున్నట్లు తెలిపారు. అందుకు స్పందించిన ఎంపిటిసి ప్రభుదాసు ప్రతి సర్వసభ్య సమావేశంలో నీటి సమస్య మాట్లాడుతున్నప్పటికీ ఇంతవరకు సమస్య తీరలేదని ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పనిచేసి అంబేద్కర్ నగర్, అరుంధతి నగరులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ మాట్లాడుతూ అధికారులు తన మాటలు పట్టించుకోకుండా వారి ఇష్ట ప్రకారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలకు తనిఖీ నిమిత్తం వెళ్లినప్పుడు కూర్చోవడానికి కుర్చీ కూడా వేయటం లేదని, అధికారులు జీతాలు కోసం పనిచేస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్, వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి, ఏపీవో మాచర్ల, సర్పంచులు బిల్లా ఝాన్సీ రాణి, మద్దిరాల మమత, పలువురు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చింతాయపాలెం సొసైటీ అధ్యక్షుడుగా బుల్లియ్య



కర్లపాలెం, మేజర్ న్యూస్.బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆశీస్సులతో కర్లపాలెం మండలం చింతాయపాలెం సొసైటీ చైర్ పర్సన్ గా మద్దిబోయిన తిరుపతయ్య (బుల్లయ్య)ను పార్టీ అధిష్టానం నియమించింది.కష్ట కాలంలో సైతం పార్టీని నమ్ముకొని పనిచేసినందువల్ల బుల్లియ్య కు సొసైటీ అధ్యక్షుడు పదవి వచ్చిందని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాడా శ్రీనివాసరావు, చీరాల శ్రీనివాసరెడ్డి,షేక్ బాజి,పఠాన్ అహ్మద్ బాష ,కట్టా సుజాత,కాగిత విజయరాజు, దొప్పలపూడి రాజశేఖర్ ,మునిపల్లి చిన్న ,దాస్ తదితరులు ఉన్నారు

## హైస్కూల్లో యువజన నైపుణ్యాల దినోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నైపుణ్యాల గురించి ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం వివరించారు. అనంతరం విద్యార్థులకు నైపుణ్యత మీద పోటీపరీక్షలు నిర్వహించగా బి.రాధాకృష్ణ, యం.రవి, మహేష్, విద్యార్థులు ప్రతిభ కనబరచగా హెచ్‌యం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఎల్వోలు తమ బాధ్యతలు నిర్వహించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: బీఎల్వోలు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని సహాయ ఎన్నికల నమోదు అధికారి తహశీల్దార్ ఏవి రవి శంకర్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం, ఇండియా ఇంటర్ నేషనల్ ఇనిస్ట్యూట్ అఫ్ డెమోక్రసీ అండ్ ఎలెక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు మండలం లోని బూత్ లెవల్ అధికారులకు ఎన్నికల జాబితా నిర్వహణపై స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, రాజ్యాంగంలోని అధికరణలోని అధికారాలు, ఓటు హక్కు అర్హత, ఓట్లు చేర్పులు, తొలగింపులు, ఫారాలు నింపే విధానం, ఓట్లు చేర్పులలో అవకతవకలపై తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ పివి రమణారెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రవి చంద్ర, ట్రైనర్ డి.నాగేశ్వరరావు, బీఎల్వోలు పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యలపై దృష్టి పెట్టాలి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అర్చక సంఘం ప్రతినిధులు మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దిట్టకవి వాసుదేవ సంపత్ కుమార్ ఆచార్యులు, కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్‌లు అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అర్చకులకి బయో మెట్రిక్ హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని, అర్చకుల ఈనాం భూములకి అనుభవ దారుగా పేరు నమోదు అవకాశం కల్పించి రైతులకి ఇచ్చే సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. అర్చకులకు ధూప దీప నైవేద్య పథకం కింద నూతన లబ్ధి దారులను ప్రకటించినందుకు, అదేవిధంగా వేద పండితులకి నిరుద్యోగ భృతి కింద 3వేలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల అర్చకులు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా కరిముల్లాఖాన్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆశీస్సులతో బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పఠాన్ కరిముల్లా ఖాన్ ను పార్టీ అధిష్టానం నియమించింది. టీడీపీ పార్టీ నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, హైదరాబాద్ వలి తదితరులు ఉన్నారు

## విద్యుత్ అదాలత్‌తో సమస్యల పరిష్కారం





సూర్యా ప్రతినిధి బాపట్ల: విద్యుత్ అదాలత్ ల ద్వారా వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తామని రిటైర్డ్ జిల్లా సెషన్స్ న్యాయాధికారి, సీజీఆర్ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ అన్నారు. బాపట్ల పట్టణంలోని సాయి ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో మంగళవారం విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. అధికారుల ప్రవర్తనపై, అవినీతి పై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వినియోగదారులతో మర్యాదగా మెలగాలన్నారు. వినియోగదారులు కూడా అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేయరాదన్నారు. నిరాధార ఆరోపణలు అని తేలితే ఫిర్యాదుదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల సమమయంలో తనిఖీ అధికారులు ఇష్టానుసారం కేసులు రాయకుండా నిబంధనల మేరకే వ్యవహరించాలన్నారు. బాపట్లలో అధికంగా అర్జీలు వచ్చాయని వినియోగదారులు వారి సమస్యలను వివరించారని తన పరిధిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందని మరీ ముఖ్యంగా కర్లపాలెం మండలం అధికంగా వచ్చాయని ఏఈ భాషను సరిగా విధులు నిర్వహించాలని హెచ్చరించినట్లు తెలిపారు. సి జి ఆర్ ఎఫ్ సాంకేతిక సభ్యులు శ్రీనివాసరావు, ఆర్థిక సభ్యులు ఆర్సిహెచ్ శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు ఏ సునీత, ఎస్ ఇ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు, మద్యం అమ్మవద్దు: డి.పి.ఈ.ఓ బి.వెంకటేశ్వర్లు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కల్తీ కల్లు ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది. మత్తు బిల్లల మిశ్రమంతో కల్లు విక్రయాలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడదని హెచ్చరించాను ఇంచార్జ్ జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు. బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో కల్లుగీత కార్మికులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి పి ఈ ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లు దుకాణ యజమా టనులు నాణ్యమైన చెట్టు కల్లు మాత్రమే విక్రయించాలని. దుకాణ దారుల మధ్య పెరిగిన పోటీ నేపథ్యంలో ఒకరిని మించి మరొకరు కల్లు తయారీలో నిషేధిత మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు సమాచారం అందిందని. ముందుగా హెచ్చరిస్తున్నానని తెలిపారు. అనధికారం మద్యం సరఫరా చేయు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని నకిలీ మద్యం తక్కువ ధరలకు అమ్ముతున్న అనుమానిత విక్రయదారుల వివరాలు ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి లేదా డి.పి.ఈ.ఓ 9849990288 నెంబర్ కు తెలపాలని కోరారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## పోలేరమ్మకు ఆషాఢమాసం సారె





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలోని గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి ఆషాఢమాసం మాసంను పురస్కరించుకుని మహిళలు సారె పసుపు కుంకుమలు అందజేసి సంబరాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుంచాల పెద నాగిరెడ్డి, అక్కల రమణారెడ్డి, సూరిబోయిన పోతురాజు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు

## ఏబిఎం పాలెంలో 'సుపరిపాలన తొలి అడుగులో' ఎరిక్షన్






పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఏబియం పాలెంలో మంగళవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గూడూరి ఎరిక్షన్ బాబుకు కాలనీవాసులు పూలమాలలు, శాలువలతో సత్కరించి టపాసులు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ పథకం, తల్లికి వందనం పథకాలను వివరించారు. తల్లికి వందనంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లు సంతోషంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తుందన్నారు. ఆగస్టు నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పాలెంలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, లాయర్ కాశయ్య, లాయర్ సుధీర్ బాబు, కొప్పుల సుబ్బారెడ్డి, ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, రావికింది నరసింహారావు, దేసు నాగేంద్రబాబు, చంటి, కటికల దానం, జెడి లక్ష్మయ్య, చిన్న దోర్నాల సర్పంచ్ వెంగల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, బోళ్ల బాలకృష్ణారెడ్డి, రమణారెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాపట్లలో స్టోర్స్ సెగ్రిగేషన్ కార్యశాల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పుర పాలక సంఘ కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళ వారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఐటిసి సమన్వయంతో సోర్స్ సెగ్రిగేషన్ ( చెత్తను వేరు చేయడం) అనే అంశము పై వర్క్ షాప్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఐటీసీ తో కలిసి ఇప్పటికే ఇదే విషయం పై 30 పురపాలక సంఘములతో ఎం ఓ యు కుదు ర్చుకున్నారు. బాపట్ల జిల్లా బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె, పొన్నూరు పురపాలక సంఘాల కమిషనర్లు, మునిసిపల్ ఇంజనీర్ లతో, ప్రజారోగ్య విభాగ సిబ్బందితో మంగళవారం కార్యశాల నిర్వహించారు. నేటి నుండి ప్రతిరోజు పురపాలక సంఘ పరిధిలలో పారిశుధ్య కార్మికుల ద్వారా సేకరించబడే చెత్త ను తడి చెత్త పొడి చెత్త హానికర వ్యర్థాలుగా వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. బాపట్ల మునిసిపల్ కమీషనర్ జి.రఘునాధ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పట్టణము నందు చెత్తను వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించామని ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, పొన్నూరు, రేపల్లె పురపాలక సంఘములకు చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్లు, బాపట్ల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సి ఓ లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## హాజి బాషా కుటుంబాన్ని పరామర్శించిన మిలటరీ అధికారులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 1999వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమర సైనికుడు మహమ్మద్ హాజీ బాషా(సేనా మెడల్ అవార్డు గ్రహీత) కుటుంబ సభ్యులను పరామర్శించటటమే కాకుండా మెమెంటో లు అందించి సన్మానించటానికి కార్గిల్ ప్రాంతం లో ఉన్న 8 మౌంటెన్ డివిజనల్ హెడ్ క్వార్టర్స్ నుండి ఆర్మీ ప్రతినిధులు రావటం చాలా హర్షించదగిన విషయం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివ రావు అన్నారు. ముందుగా అమరవీరుడు మహమ్మద్ హాజీ బాషా (సేన మెడల్ అవార్డు గ్రహీత) చిత్ర పటానికి వారి కుటుంబ సభ్యుల తో ను, మిలిటరీ అధికారులతో, మాజీ సైనికులతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పూల మాలలు వేసి నివాళులు జోహార్లు అర్పించి, అమర సైనికుని ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశం కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించడం మన రాష్ట్రానికే గర్వకారణం అని హాజీ బాషా సేవలను తెలియజేస్తూ తాండ్ర కొనియాడారు.

## అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్స్ చైర్మన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుకర్ గుప్తా తెలిపారు. జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సమావేశం జరిగింది. ప్రజాస్వా మ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని మధుకర్ గుప్తా చెప్పారు. పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికల రూపొందించు కోవాలన్నారు. డీలిమిటేషన్, రిజర్వేషన్ అమలు పరిశీలించాలని, ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. రాజకీ యంగా ప్రభావితం చేసే అంశాలను మందస్తుగా గుర్తించాలన్నారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాల న్నారు. డిపిఓ ప్రభాకర్ రావు, గుంటూరు జెడ్పి సీఈవో జ్యోతిబసు, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల దొంగలు అరెస్టు

అద్దంకి, మేజర్‌న్యూస్: అంతర్ జిల్లాల బుల్లెట్ వాహనాల దొంగలను అద్దంకి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద చీరాల డీఎస్పీ ఎండి. మెయిన్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. యూట్యూబ్ ద్వారా బుల్లెట్ దొంగతనం నేర్చుకున్న బీటెక్ విద్యార్థులు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా ల్లోని 17 ద్విచక్రవాహనాలు అపహరించారు. ఇందులో 16 బుల్లెట్లు, ఒక స్కూటీ ఉన్నాయి. ఒకే తరహాలో బుల్లెట్లు ఎక్కువగా అపహరణకు గురి కావటాన్ని తీవ్రంగా పరిగణించిన బాపట్ల ఎస్పీ తుషార్ డూడి చీరాల డీఎస్పీ ఎండి. మెయిన్ ద్వారా పరిశోధన జరిపించారు. అద్దంకి సీఐ ఏ సుబ్బరాజు నేతృత్వంలోని పోలీసు బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరిశోధన చేశారు. అపహరించిన ద్విచక్రవాహనాలను అమ్మేందుకు సిద్ధం చేయగా వాటిని గుర్తించారు. అలాగే నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరాలను అంగీకరించారు. ఆమేరకు 17 ద్విచక్రవాహనాలను, ఏడుగురు బిటెక్ విద్యార్థులను మంగళవారం. కోర్టుకు హాజరు పరిచారు: స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాల విలువ రూ.25.20 లక్షలు ఉంటుందన్నారు. అద్దంకి పట్టణానికి చెందిన పల్లా సాయిరాం, పల్నాడు. జిల్లా రెంటచింతల మండలం తుమ్మకోటగ్రామానికి చెందిన నార్లగడ్డ గోవిందరాజు, నెల్లూరు జిల్లా కావలి మండలం చౌదరిపాలెంకు చెందిన కోడెల పవన్ కుమార్, ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంకు చెందిన రాయపూడి వసంత కుమార్. ఎన్టీఆర్ కృష్ణాజిల్లా కంచికచర్ల మండలం కొత్త పెండ్యాల గ్రామానికి చెందిన జీనేపల్లి నరేంద్రవర్మ, ప్రకా శం జిల్లా కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామాని చెందిన అక్కల వెంకటసాయిరెడ్డిలు ఒంగోలు లోని ఇంజనీరింగ్ కళాశాలో, ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం యెద్లూరిపాడు గ్రామానికి చెందిన దివి వేణుగోపాల్ కందుకూరులోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. శింగరకొండ తిరుణాళ్ల నుంచి ప్రారంభమైన దొంగతనాలు అద్దంకిలో తొమ్మిది, నరసరావుపేటలో -1, మద్దిపాడులో-1, చిలకలూరిపేటలో 3, మేదరమెట్ల -1, పంగులూరులో బుల్లెట్ - 1, స్కూటీ - 1 చొప్పున మొత్తం 16 బుల్లెట్లు, స్కూటీ దొంగిలించారు. దొంగిలించిన వాహనాలను అద్దంకి పట్టణ శివారు బ్రహ్మానందం కాలనీ వద్ద దాచిపెట్టారు. మూడు బుల్లెట్లు, ఒక స్కూటీపై వీరు తిరుగుతూ ఎవరికీ అనుమానాలు రాకుండా జాగ్రత్తపడ్డారు. పోలీసులు సాంకేదిక విచారణలో నిజాలు తెలియడంతో మొత్తం వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును అత్యంత పకడ్బందీగా ఛేదించిన సీఐ ఏ.సుబ్బరాజు, ఏఎస్ఐ బి వసంత, హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు, పీసీలు, వి.బ్రహ్మయ్య, పి.బ్రహ్మయ్య, ఎం. వెంకటగోపయ్యలను డిఎస్పీ ద్వారా నగదు రివార్డులు అందించారు.

# మైభారత్, దీక్షా యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: చదువుతోపాటు నైపుణ్యత ఎంతో అవసరమని జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కుమారి ఇందిర దేవి అన్నారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే (ప్రపంచ యువ నైపుణ్య) దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో మై భారత్, దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇందిరా దేవి మరియు కళాశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన శాస్త్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా దీక్ష సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఇందిరా దేవి మాట్లాడుతూ యువత నూతన ఉత్సాహంతో టెక్నాలజీని అందిపుచ్చుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని చదువుతోపాటు ప్రతి రంగంలో ఉన్న నైపుణ్యతను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కప్పగంతుల మధుసూదన శాస్త్రి మాట్లాడుతూ యువత ప్రస్తుత సమాజంలో అభివృద్ధి చెందుతున్న నైపుణ్యతను వాటి వివరాలను తెలుసుకొని ఎప్పటికప్పుడు తనకు తాను అభివృద్ధి చెందేందుకు కృషి చేసుకోవాలని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్, దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీధర్ సాయి సుబ్బారావు, సాయి లక్ష్మీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.శేషు కుమార్, వినోద్, పవన్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: చందలూరు ఎస్సీ కాలనీకి చెందిన ఉపాధ్యాయులు ఎర్రగుంట్ల భాస్కర్ ఆయన సతీమణి నిర్మల కుమారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎంపీపీ స్కూల్ చందలూరు నందు 35 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవిఎస్‌సి హరి ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు చిన్న కాసిం, ఎస్ఎంసి చైర్మన్ రాయల రూతు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఆర్.సుధాకర్, గ్రామ పెద్దలు నాగేశ్వరావు, వెంకట్రావు ప్రభాకర్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చీమకుర్తి మున్సిపాలిటీ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పి. ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల మొండి గా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, జె.పిచ్చయ్య, బి.ఏడుకొండలు, కోటేశ్వరరావు కార్మికులు పాల్గొన్నారు.

## ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని రైతులు ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంటనమోదు పై రైతులకు అవగాహన కల్పించారు. పంట నమోదు రైతులు చేయించుకోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారము పొందటానికి మరియు క్రాప్ " ఇన్సూరెన్స్ చేయించుకోవడానికి రైతులు పండించిన పంటను అమ్మటం కొరకు పంట నమోదు చేసుకోవడం వలన రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు .గ్రామంలోని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మినుము పెసర, కంది పంటలకు జులై 30 వ తారీకు లోపు వరి పంటకు ఆగస్టు 15 తారీకు లోపు లోన్ తీసుకునేవారు బ్యాంకు లోను తీసుకోకుండేవారు మీ సేవ కేంద్రాల్లో ప్రీమియం చెల్లించవలసిందిగా వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ డి.అమృత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలతో రోడ్డు ఎక్కితే కఠినచర్యలు తప్పవు:ఎస్ఐ

పొదిలి, మేజర్‌న్యూస్: మైనర్లు వాహనాలతో రోడ్ ఎక్కితే కఠిన చర్యలు తప్పవని సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమనలు హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవన్నారు.మైనర్లు వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. అవగాహన లేని వాహనాల మీద ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు.లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తే ,ఇక నేరుగా జైలు జీవితం గడపక తప్పదన్నారు. త్వరలో ఎవరైతే మైనర్లు వాహనాలు నడుపుతున్నారో గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పటికి మార్పు రాకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.

## హైస్కూల్‌ను డిఈఓ ఆకస్మిక తనిఖీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా జిల్లా పరిషత్ హై స్కూల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలో ఆయన పాఠశాలను తనిఖీ చేశారు. 193 మంది విద్యార్థులకు గాను 91 మందే విద్యార్థులు రావడంతో డిఈఓ కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రార్థన నిర్వహణ సక్రమంగా లేదని విద్యార్థులు తక్కువగా ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు విద్యార్థులు సరైన సమయంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సుపరిపాలనపై కరపత్రాల పంపిణీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని శివరాంపురం గ్రామంలో బిజెపి మండలం ఇన్చార్జి శాతరాజు పల్లి వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ 11 సంవత్సరాల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం పేరుతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి నియోజక వర్గం ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు బిజెపితో అభివృద్ధి జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, ప్రజలు సద్వినియోగపరచుకొని పేదలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1290 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా పనులు ప్రారంభించిన ఘనత బీజేపీకే దక్కుతుందని కృష్ణారావు తెలిపారు. దేశ అభివృద్ధి దేశ రక్షణ ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం బిజెపి మండల కన్వీనర్ గుమ్మ రాఘవేంద్ర వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి : ఏవో



దర్శి, మేజర్‌న్యూస్: రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలను చేయించుకొని లోపాలను గుర్తించి అధిక ఆదాయాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి కె.రాధ కోరారు. మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మెలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.రాధ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మెలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఏ.ఇ.ఓ శోభ, వి.ఎ.ఎ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## కంబాలపాడు, నందిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది



పొదిలి, మేజర్‌న్యూస్:మండలంలోని కంబాలపాడు, నంది పాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మెలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి రైతులకు వివరించారు. అలాగే భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు మరియు వాటి ఆవశ్యకతల గురించి తెలియజేశారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శైలజ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన మెలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి బి.ధనలక్ష్మి , గ్రామ వ్యవసాయ సహాయకుల్నున తేజ,సుమన్ సుకుమార్, ఆయా రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఏసి సెల్ అధ్యక్షులు సురేష్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ లో ఇటీవల వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం పదవులను ప్రకటించిన నేపథ్యంలో పొదిలి నగర పంచాయితీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షునిగా వేల్పుల సురేష్ నియమితులయ్యారు. అందుకు కృతజ్ఞతగా మంగళవారం నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గోలమారి చెన్నారెడ్డి ,కల్లం వెంకటసుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు లను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కలిసి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గట్టి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బాప్టిస్ట్ పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు హాజరు కానప్పుడు మండల సమావేశం ఎందుకు? :ఎంపీపీ ధ్వజం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండల స్థాయి ముఖ్య అధికారులు మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరు కాక పోవటం సమావేశం జరపటం వృధాయే నని ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తహాసిల్దార్, ఎన్ ఎ పి, ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ లు,ఎక్సైజ్, ఆర్ అండ్ బి, ఉద్యానవన శాఖతో పాటు పలు శాఖల అధికారులు సమావే శానికి హాజరు కాక పోవటం వల్ల వారి శాఖల పై సమీక్షించలేకపోయా మన్నారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశం నిర్వహించటం వృధాయే అని గొట్టగట్టు ఎంపిటిసి ఉడుముల రామనారాయణరెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీల తీర్మానం లేకుండానే గ్రామాలలో వివిధ పనులు ఎట్లా చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సమావేశంలో రెవెన్యూసమస్య లు గురించి వివరిద్దామంటే తహసీల్దార్ సురేష్ సమావేశానికి హాజరు కాకపోవటం ఏమిటని ప్రశ్నించారు.మునగపాడు ఎంపీటీసీ,మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో సాగర్ నీటి సమస్య యధావిధిగా ఉన్నదని గ్రామాలలో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పలుమార్లు సమావేశంలో సాగర్ నీటి సమస్యను అధికారులు దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం ఏమిటని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు , ఎంపీడీవో డి ఈశ్వరమ్మ,డీటీ అరుణ,పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఐఆర్‌సిటిసి ఆధ్వర్యంలో జ్యోతిర్లింగంతో దివ్య దక్షిణ యాత్ర

### - ఏరియా మేనేజర్ ఎం. రాజా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఐఆర్‌సిటిసి సౌత్ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగంతో దివ్య దక్షిణ యాత్ర సికింద్రాబాద్ నుండి రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచి, తంజావూరు, లలాలోని దేవాలయాలకు భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడుపుతున్నట్లు విజయవాడ ఐఆర్‌సిటిసి ఏరియా మేనేజర్ ఎం. రాజా తెలిపారు. జులై 19న ప్రారంభమై 26 జులై వరకు ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ఈ రైలులో స్లీపర్ క్లాస్, 3 ఏసీ, సెకండ్ ఏసిలు కలిగి ఉంటాయని తెలిపారు. స్లీపర్ క్లాస్‌కు పెద్దలకు 14,100, పిల్లలకు 13,200 అలానే పాడేసిలో పెద్దలకు 22,300 పిల్లలకు 21, 200 సెకండ్ ఏసిలో పెద్దలకు 29,200 పిల్లలకు 27,900లుగా ప్యాకేజీ ధరలు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు విజయవాడ రైల్వే స్టేషన్ లోని రైల్వే రిటర్నింగ్ రూమ్ వద్ద ఉన్న ఐఆర్‌సిటిసి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. బుకింగ్ కొరకు 9281495848, 9281030714 నంబర్లను సంప్రదించవచ్చని ఏరియా మేనేజర్ రాజా తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

పొదిలి, మేజర్‌న్యూస్: ఈరాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారా యణ రెడ్డి ఆదేశాల మేరకు బూత్ నెంబర్ 218 లో కూటమి ప్రభుత్వం అధికా రంకు వచ్చిన మొదటి సంవత్సరంలోనే చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు అందించి కార్యక్రమంలో బూత్ కన్వీనర్ అంకిత మోహనరావు , టిడిపి నాయకులు పాల్గొన్నారు.





## పారదర్శకంగా బదిలీలు జరిగేలా దృష్టి సారించాలి : సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి చిరు ఉద్యోగులపై రాజకీయ నాయకుల సిఫార్సులు కొరడా ఝులిపిస్తున్నాయని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళవారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీశాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సచివాలయాలలో వివిధ గ్రేడ్ల కార్యదర్శులతో పాటుగా డిజిటల్ అసిస్టెంట్లు, వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు, జిల్లా వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అగ్రి అసిస్టెంట్లు, ఇలా చిరు ఉద్యోగుల పాలిట రాజకీయ నాయకులు సిఫార్సులు శాపంగా మారాయన్నారు. కష్టపడి చదివి ఉద్యోగం తెచ్చించుకున్న చిరు ఉద్యోగులకు ఈ పద్ధతి తలనొప్పిగా మారిందన్నారు. సొంత మండలంలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారిని బదిలీ చేయాలనేది నిబంధనలు చెబుతున్నాయి. అయితే రాజకీయ నాయకుల సిఫార్సు లేఖలతో చిరు ఉద్యోగులను జిల్లా నలుమూలల సుదూరప్రాంతాలకు బదిలీ చేయడంతో ఒక్కసారిగా వారికి దిక్కుతోచని స్థితి ఏర్పడిందని, వారికి ఏం చేయాలో పాలు పోక జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాలు నిండక పోయిన, ఆన్లైన్లో నమోదు చేసుకోకుండా ఉన్న ఉద్యోగులను కూడా బదిలీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, ఎంఎస్‌పి ఎస్ రాష్ట్ర నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశంలో మండల సమన్వయకర్త మేరుగ నాగార్జున



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన వైఎస్ఆర్సిపి మండల విస్తృతస్థాయి సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ మంత్రి మేరుగు నాగార్జున పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల వైసీపీ కన్వీనర్ దుంప చెంచిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంతనూతలపాడు సమన్వయకర్త నాగార్జున వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మైనంపాడు వైసీపీ నాయకులు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌడు కాలేషా తల్లి దినకర్మలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కేశన శంకరరావు జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు జన్మదినోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు అధ్యక్షతన ఒంగోలు చావల వారి వీధిలో బీసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, సంయుక్త కార్యదర్శి నక్క ప్రసాద్, తన్నీరు శివప్రసాదరావు, మాచవరపు నాగాంజనేయులు, నగర ప్రధాన కార్యదర్శి పోతులూరి శివబ్రహ్మాచార్యులు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి అలుగుపల్లి శివకృష్ణ, పలువురు బీసీ నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీరయ్య చౌదరి హత్య కేసులో ముందస్తు బెయిల్ తిరస్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నం. 249/2025లో ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితుడిగా ఉన్న ముప్పా సురేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరస్కరించింది. ఈ పిటిషన్‌పై ఈనెల 11వ తేదీన హైకోర్టులో వాదనలు జరిగాయి. ప్రాసిక్యూషన్ తరపున ప్రభుత్వ న్యాయవాది లక్ష్మీనారాయణ, నిందితుడు ముప్పా సురేష్ తరపున హైకోర్టు అడ్వకేట్ పృధ్విరాజు, మృతుడు వీరయ్య చౌదరి భార్య తరపున హైకోర్టు అడ్వకేట్ కె.యస్.మూర్తి వాదనలు వినిపించారు. మే నెల నుండి వాయిదాల పడుతూ వచ్చి తేదీ:11.07.2025న వాదనలో జరుగగా కోర్టు తీర్పును రిజర్వ్ చేసి నేడు గౌరవ కోర్ట్ వారు తీర్పును ఇవ్వటమైనది. వాదనలలో భాగంగా ప్రాసిక్యూషన్ పేర్కొన్న అంశాలు కేసు దర్యాప్తు దశలో ఉందని, ముప్పా సురేష్‌కు ఈ హత్య కేసుతో సంబంధం ఉందని ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, అతనికి చెందిన కంపెనీ డైరెక్టర్ ఖాతా నుంచి ప్రధాన ముద్దాయి వినోద్‌కి నగదు బదిలీ జరిగినట్లు ఆధారాలు ఉన్నాయని, కేసుకు సంబంధించి పోలీసులు దర్యాప్తు వేగవంతంగా జరుగుతున్న దశలో బెయిల్ మంజూరైతే దర్యాప్తుకు అవరోధాలు కలిగించే అవకాశాలు ఉన్నాయి. ఈ అంశాలను పరిశీలించిన గౌరవ హైకోర్టు, ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

## చంద్రన్న పాలన ఇంటింటికీ విశ్వాసం

### బోడవాడలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: ఒకే ఏడాది పాలనతో ప్రజల గుండెల్లో నిలిచిన ప్రభుత్వం టిడిపి కూటమి అని టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బోడవాడలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న వాడి వెంకటేశ్వర్లు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. అన్నా క్యాంటీన్లు, పింఛన్లు, అమ్మఒడి, రైతు భరోసా, ఆరోగ్య సేవలు ప్రతి వాడికి మేలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తోంద న్నారు. ఇది మాటల పాలన కాదు ప్రతి వాడికి మేలు చేసే భరోసా పాలన అని పువ్వాడి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రతి ఇంటిలో ప్రభుత్వ పనితీరుపై అవగాహన కల్పిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## పదోన్నతితో కొత్త ఉత్సాహం

### - అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయం లోని పరిపాలనా విభాగంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు పి.ఎస్.ఎన్ కోటేశ్వరరావు, కె. ప్రభాకర వర్మలకు సీనియర్ అసిస్టెం ట్లుగా పదోన్నతి పొందారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఏ.ఆర్. దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి అభినందనలు తెలియజేశారు. ఎప్పటికప్పుడు నిరంతర శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి, బాధ్యతాయుతమైన కృషి ద్వారానే పదోన్నతులు సాధ్యమవుతాయని, పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, ఇకపై మరింత నిబద్ధతగా విధులు నిర్వర్తించాలని తెలియజేశారు.

## తొలి రోజు ఏపిపిఎస్సీ పరీక్షలు ప్రశాంతం : డిఆర్వో



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వివిధ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో పటిష్ట భద్రత మధ్య పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తెలిపారు. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకూ ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా జిల్లావ్యాప్తంగా ఆరు సెంటర్లలో ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా తొలి రోజైన మంగళవారం ఒంగోలు నగరం మామిడిపాలెంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కాలేజీలో మాత్రమే పరీక్షను నిర్వహించారు. ఉదయం పరీక్షకు 134కు గాను 81 మంది, మధ్యాహ్నం పరీక్షకు 71కి గాను 48 మంది హాజరయ్యారని తెలిపారు.